07-03-2024

# క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక



## కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరు

**స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు**

**రేవంత్‌రెడ్డి అవగాహన లేని పాలనతో కష్టాలు : హరీశ్‌రావు**



**హైదరాబాద్,** :కాంగ్రెస్‌ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగాలేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడించారు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు.




# ఎన్టీఆర్ దగ్గర ఇద్దరమూ తర్ఫీదు పొందాం

**ఎన్టీఆర్ ఆదేశాలను తప్పకుండ పాటించేవాళ్లం**

**దగ్గుబాటిలో ఇంతటి డెప్త్ ఉందనుకోలేదు**

**ప్రపంచచరిత్ర పుస్తకావిష్కరణలో సిఎం చంద్రబాబు**

**విశాఖపట్నం,** మాజీమంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావుప్రపంచతతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసిపుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రతి అంశాన్ని లోతుగా విశ్లేషిస్తారని.. ఆయన పుస్తకం రాస్తారని ఎప్పుడూ అనుకోలేదని.. వెంకటేశ్వరరావులో ఇంత డెప్త్ ఉందనితెలియదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. విశాఖలోని గీతంయూనివర్సిటీలో దగ్గుబాటి వెంకటేశ్వరరావురచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం ఆవిష్కరణకార్యక్రమం జరిగింది. సీఎం చంద్రబాబు ,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి,ఎంపి శ్రీభరత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తమ కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి అని, వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు. ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందు పరిచారు. ఎన్టీఆర్ అప్పజెప్పిన బాధ్యతలు నెరవేర్చేవాళ్లమి చెప్పారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. కలిసి 40 ఏళ్లు ఉన్నామని.. ఆయనలో ఇంత డెప్త్ ఉందని.. పుస్తకం రాస్తారని ఎప్పుడూ ఊహించలేదని అన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఒక డాక్టరని.. ఆయన లైఫ్‌ను చాలా బాగా గడుపుతారని, ఆయన డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా సీనిమాలు తీశారని.. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రిగా పనిచేశారని, ఒకసారి లోక్ సభ, మరోకసారి రాజ్యసభ మెంబర్‌గా ఉన్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇప్పటి వరకు ఆయన ఐదు పుస్తకాలు రాశారన్నారు. మొదటిది 'చరిత్రలో కొన్ని నిజాలు' రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 'ఏర్పాటు వాదం ఎందుకొచ్చింది' పుస్తకం రాశారని.. మూడో పుస్తకం.. 'ప్రపంచ తత్వం.. నాయకత్వం' రాశారన్నారు.



## శ్రీవారి అన్నప్రసాదంలో మసాలవడ

**లాంఛనంగా ప్రారంభించిన టిటిడి**

**తిరుమల,** శ్రీవారి దర్శనానికి తిరుమలకు వెళ్లే భక్తులు అన్నప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరిస్తారు.. ఇప్పుడు శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం మరో శుభవార్త చెప్పింది.. తిరుమలలో భక్తులకు ఉచితంగా అందించే అన్నప్రసాదంలో మసాలా వడను చేర్చింది. తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు వడ ప్రసాదం అందించే కార్యక్రమాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటికే శ్రీవారి అన్నప్రసాద మెనులో మసాలా వడను చేర్చింది టీటీడీ.. అవి ఇప్పటి వరకు కొంతమందికే అందుతుండగా.. గురువారం నుంచి పూర్తిస్థాయిలో అమల్లోకి తెచ్చారు..ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తాను టీటీడీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత, అన్నప్రసాద మెనూలో భక్తులకు అదనపు వస్తువును వడ్డించే ఆలోచనను ముందుకు తెచ్చాను అన్నారు.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినప్పుడు, ఆయన ఆ ఆలోచనకు అంగీకరించి ఆమోదించారని గుర్తుచేసుకున్నారు.. ఆలయ నిర్వహణలో ఇప్పటికే అధిక నాణ్యత గల పదార్థాలతో భక్తులకు అన్నప్రసాదాలను అందిస్తున్నట్లు తెలియజేశారు.

## అక్రమంగా షేర్లను బదిలీ చేసుకున్నారు

- బదిలీ షేర్లపై స్టే విధించండి
- కంపెనీ లా ట్రిబ్యునల్‌లో జగన్ పిటిషన్
- విచారణ ఎప్రిల్ 3కు వాయిదా



**హైదరాబాద్,** షేర్ల బదలాయింపునకు సంబంధించి హైదరాబాద్‌లోని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో వైకాపా అధినేత జగన్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. కౌంటర్ దాఖలు చేసేందుకు వాద, ప్రతివాదులు సమయం కోరడంతో తదుపరి విచారణను ఎన్‌సీఎల్‌టీ ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. తన పేరు మీద, వైఎస్ భారతి పేరు మీద ఉన్న షేర్లను తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిల అక్రమంగా బదిలీ చేసుకున్నారని పిటిషన్ దాఖలు చేశారు. కనీసం తన సంతకాలు లేకుండా షేర్ల బదిలీ జరిగిందని తెలిపారు. విజయమ్మ, షర్మిల, సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌ను ప్రతివాదులుగా పేర్కొన్నారు. బదిలీ చేసుకున్న షేర్లపై స్టే విధించాలని గత వారం జగన్... మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. తాజా పిటిషన్‌తో పాటు.. మధ్యంతర పిటిషన్లపైనా కౌంటర్‌లు దాఖలు చేయడానికి వాద, ప్రతివాదులు గడువు కోరడంతో తదుపరి విచారణను వచ్చే నెల 3కి వాయిదా పడింది. వైఎస్ ఫ్యామిలీలో ఆస్తి వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

**ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి**

**సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా**

**మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,** :ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండవిజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు.

## అమెరికా సుంకాలపై అధ్యయనం చేస్తున్నాం

- బడ్జెట్‌పై దేశవ్యాప్తంగా చర్చ చేస్తున్నాం
- బాధ్యతగా ఎపికి సహకారం అందిస్తున్నాం
- మీడియాతో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్



**విశాఖపట్నం,** భారత్‌పై అమెరికాసుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రిపీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికావాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారనిచెప్పారు. భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకునిచర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు,చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్టు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. 'ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుందన్నారు. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది' అని ఆర్థిక మంత్రి వివరించారు.

## పెట్టుబడులకు ఏపీ అనుకూల ప్రాంతం

- వివిధ దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
- పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టండి
- ఐటీబీ బెర్లిన్ -2025 సదస్సులో మంత్రి దుర్గేష్




**అమరావతి,** ఎక్స్‌ప్రెస్: పెట్టుబడులకు ఇదే సరైన సమయమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. నూతన ఆవిష్కరణలను పారిశ్రామికవేత్తలకు స్పష్టంగా వివరించిన మంత్రి దుర్గేష్,నూతన పర్యాటక పాలసీ, రాష్ట్ర పర్యాటక ప్రాంతాల సమగ్ర సమాచారాన్ని తెలిపే పుస్తకాలను విదేశీ ప్రతినిధులకు పంపిణీ చేసారు. మూడో రోజు జర్మనీ పర్యటనలో బిజీ బిజీగా మంత్రి దుర్గేష్ బృందం కనిపించింది. ఏపీ పర్యాటకం పెట్టుబడులకు అనుకూలమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ జర్మనీ పర్యటనలో వెల్లడించారు. భారతదేశంలో మరే రాష్ట్రానికి లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో జల, రోడ్డు,వాయు రవాణా సౌకర్యాలతో పాటు అందమైన సహజ సిద్ధ ప్రకృతి ప్రదేశాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి దుర్గేష్ అన్నారు. మూడో రోజు జర్మనీ పర్యటనలో భాగంగా గురువారం బెర్లిన్ సదస్సులో ఏర్పాటు చేసిన ఏపీ స్టాల్ వద్ద మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట వివిధ దేశాల ప్రతినిధులకు రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.

## సొరంగంలో సహాయక చర్యలు ముమ్మరం

**మృతులను గుర్తించేందుకు కేరళ జాగిలాలు**




**నాగర్ కర్నూలు,** :నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకుపోయిన 8 మంది జాడను గుర్తించేందుకు సహాయక చర్యలు వేగవంతమయ్యాయి. ఇందుకోసం కేరళ నుంచి ఆర్మీ హెలికాప్టర్లలో రెండు క్యాడవర్ జాగిలాలను తీసుకువచ్చారు. కేరళ ప్రత్యేక పోలీసు బృందం, జిల్లా కలెక్టర్ సంతోష్.. విపత్తు నిర్వహణ అధికారులతో సమావేశమయ్యారు. 8మంది చిక్కుకున్న ప్రాంతాలపై ప్రాథమిక అంచనాలు వేస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సమస్యాత్మకంగా మారిన బురద, మట్టిని తొలగించేందుకు అధికారులు తొలిసారి వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారిని కనుగొనేందుకు అధికారులు 13 రోజులుగా చేస్తున్న కృషి ఫలించడం లేదు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైన్స్, హైడ్రా తదితర ఏజెన్సీల నిపుణులు బురద తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. ఫలితం తేలకపోవడంతో తొలిసారిగా వాటర్ జెట్‌లను వినియోగిస్తున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం)పైన, చుట్టుపక్కల పేరుకుపోయిన బురదపై వీటితో నీటిని పంప్ చేస్తున్నారు.మరోవైపు సొరంగంలో ప్రమాదకరంగా ఉన్న షీర్‌జోన్ ప్రాంతంలో రోబోల సేవలను వినియోగించే అవకాశాన్ని పరిశీలించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఎన్‌వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్‌ను సందర్శించింది. సీఎం రేవంత్‌రెడ్డి టన్నెల్‌ను సందర్శించిన సమయంలో అవసరమైతే రోబోలను వినియోగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు రోబోటిక్స్ సంస్థ ప్రతినిధులు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు.

## వివేకా వాచ్ మెన్ రంగన్న మృతి.. అనుమానంతో పోలీసులకు భార్య ఫిర్యాదు!



**కడప :**మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న (70) మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆయన భార్య సుశీలమ్మ పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. కొంతకాలంగా ఉబ్బసం, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రంగన్న రెండు వారాల క్రితం కిందపడిపోయారు. దాంతో ఆయన కాలికి గాయమైంది. అప్పటి నుంచి తీవ్ర అనారోగ్యంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం మధ్యాహ్నం ఊపిరాడటం లేదని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వెంటనే ఆయనను, రక్షణగా ఉన్న కానిస్టేబుల్ సహాయంతో కడప రిమ్స్‌కు తరలించారు. అయితే చికిత్స పొందుతున్న సమయంలో సాయంత్రం వైద్యులు ఆయన మరణించినట్లు వెల్లడించారు.పోలీసులు ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. వివేకా హత్య కేసులో రంగన్న కీలక సాక్షి కావడంతో అధికారులు దీనిని ప్రతిష్ఠాత్మకంగా పరిగణించారు. ఈ కేసును సీఐ ఉలసయ్య ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ ఆయన భార్య ఫిర్యాదు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2019 మార్చి 15న పులివెందులలో వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురయ్యారు. అప్పట్లో వివేకా నివాసంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న రంగన్న
ఈ హత్య కేసులో కీలకంగా మా రారు. సీబీఐ విచారణలో రంగన్న ఇచ్చిన వాంగ్మూలాలు రికార్డ్ అయ్యి ఉన్నాయి. సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో రంగన్న పేరు ప్రముఖంగా ప్రస్తావించారు.కేసు దర్యాప్తు ప్రస్తుతం వేగంగా సాగుతుండగా రంగన్న అనారోగ్యంతో మరణించడం.. ఆయన మృతిపై భార్య అనుమానాలు వ్యక్తం చేయడంతో ఇప్పుడు ఈ కేసు దర్యాప్తు ఎలా ముందుకు సాగుతుందన్నది ఆసక్తిగా మారింది.

## నా భార్యను చంపేశా సార్.. పరుగులు తీసిన పోలీసులకు షాక్



**సంగారెడ్డి జిల్లా :**పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఒక వ్యక్తి.. తాను తన భార్యను చంపేశానని.. లొంగి పోయేందుకు వచ్చినట్లుగా చెప్పటంతో ఒక్కసారిగా అలెర్టు అయ్యారు సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ పోలీసులు. తన భార్యను కత్తితో పొడిచి చంపేశానని చెప్పారు. ఇటీవల కాలంలో పెరిగిన దారుణాల నేపథ్యంలో సదరు వ్యక్తి ఇచ్చిన సమాచారాన్ని అందుకున్న పోలీసులు వెంటనే సిబ్బందితో కలిసి సదరు వ్యక్తి చెప్పిన గ్రామానికి హడావుడిగా వెళ్లిన వారికి ఊహించని షాక్ తగిలింది.సదరు వ్యక్తి చెప్పిన చోట అతడి భార్య క్షేమంగా ఉండటంతో ఉలిక్కిపడ్డారు. సదరు వ్యక్తి తాగిన మైకంలో పోలీసుస్టేషన్ కు వచ్చి చేసిన రచ్చకు పోలీసులు అవాక్కు అయ్యారు. సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ వింత ఘటనలో బద్యానాయక్ అనే మందుబాబు పోలీసుల్ని ఈ తీరులో బురిడి కొట్టించాడు.మద్యానికి బానిసైన అతడు తన భార్య చాందిబాయితో నిత్యం గొడవ పడుతూ ఉంటాడు. మంగళవారం రాత్రి మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడ్డాడు. ఉదయం నిద్ర లేచేసరికి ఇంట్లో భార్య లేకపోవటంతో ఆమె తనను వదిలేసి ఎక్కడికో వెళ్లిపో యిందని భయపడ్డాడు. ఆ వెంటనే మరింత తాగాడు. ఆమత్తులో కల్హేర్ పోలీస్ స్టేష్ కు వెళ్లి ఎస్ఐ వెంకటేశం ముందు నిలబడి తాను తన భార్యను కత్తితో పొడిచి చంపినట్లుగా పేర్కొన్నాడు.దీంతో అప్రమత్తమైన పోలీసులు తండాకు వెళ్లి.. ఆమె గురించి వాకబు చేశారు. అక్కడి అంగన్ వాడీ కేంద్రం పక్కన చాంది బాయి నిద్రపోతోంది. ఆమె క్షేమంగా ఉండటంతో అసలు విషయాన్ని గుర్తించిన పోలీసులు వెనక్కి తిరిగారు. తమను ఆటపట్టించిన బద్యా నాయక్ కు బ్రీత్ ఎనలైజర్ తో పరీక్షించి కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించి పంపేశారు. అసలు ట్విస్టు ఏమంటే.. తన భార్యను చంపేసినట్లు చెబితే వారే వెతికి తీసుకొస్తారన్న అతి తెలివితో ఈ అతి పని చేశారని గుర్తించారు.

## కలలోనూ నా భార్య వెంటాడుతోంది.. అధికారులకు పోలీసు రిప్లై



**ఉత్తరప్రదేశ్ :**విధులు సరిగా నిర్వహించటం లేదన్న ఆరోపణపై పోలీసు ఉన్నతాధికారులు ఇచ్చిన నోటీసుకు ఒక కానిస్టేబుల్ ఇచ్చిన రిప్లై.. సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావటం.. అది కాస్తా వైరల్ గా మారింది. ఉత్తరప్రదేశ్ కు చెందిన ఒక కానిస్టేబుల్ తాను విధి నిర్వహణను సరిగా చేపట్టకపోవటానికి కారణం తన భార్యతో తనకున్న గొడవలేనని పేర్కొన్నారు. తన భార్య తనను కలలో కూడా వెంటాడుతోందని.. అందుకు రాత్రిళ్లు నిద్ర కూడా పట్టటం లేదన్నారు. ఈ కారణంతోనే విధులకు సరిగా హాజరు కాలేకపోతున్నట్లుగా చెప్పారు. యూపీలోని మీరట్ లో చోటు చేసుకున్న ఈ ఉదంతం సంచలనంగా మారింది. ప్రావిన్షియల్ ఆర్మ్డ్ కానిస్టేబులరీ విభాగానికి చెందిన ఒక కానిస్టేబుల్ కు ఇటీవల ఉన్నతాధికారులు క్రమశిక్షణా చర్యల నోటీసు జారీ చేశారు. విధులకు ఆలస్యంగా రావటం.. సరిగా యూనిఫాం ధరించకపోవటం.. యూనిట్ కార్యక్రమాలకు సరిగా హాజరు కాకపోవటంతో అతడిపై చర్యలకు వీలుగా నోటీసు జారీ చేసి వివరణ కోరారు.దీనికి ప్రతిగా ఆ కానిస్టేబుల్ సమాధానం ఇస్తూ.. వైవాహిక జీవితంలో ఉన్న విభేదాల కారణంగా తాను నిద్ర లేమితో బాధ పడుతున్నట్లుగా పేర్కొన్నారు. కలలో తన భార్య తనను వెంటాడుతోందని.. తన ఛాతీపై కూర్చొని తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కారణంగా రాత్రిళ్లు నిద్ర పోకుండా మేలుకవతో ఉంటున్నానని.. అందుకే విధులకు ఆలస్యంగా వస్తున్నట్లు చెప్పారు. తీవ్ర కుంగుబాటు సమస్యతో బాధ పడుతున్నట్లుగా పేర్కొన్న అతను.. తనకు జీవించాలనే కోరిక లేదన్నారు. ఆధ్యాత్మికం వైపు వెళ్లేందుకు సాయం చేయాలని అధికారుల్ని కోరారు.ఉన్నతాధికారులకు ఇచ్చిన రిప్లై లేఖ.. సోషల్ మీడియాలో పోస్టు కావటం సంచలనంగా మారింది. ఈ లేఖ వైరల్ కావటంతో ఉన్నతాధికారులు ఈ అంశంపై విచారణ చేపట్టారు. ఈ లేఖ సోషల్ మీడియాలోకి ఎలా వచ్చిందన్న అంశంపై ఆరా తీస్తున్నట్లుగా పీఏసీ 44వ బెటాలియన్ కమాండెంట్ సచింద్ర పటేల్ వెల్లడించారు. సంచలనంగా మారిన ఈ ఉదంతంలో సదరు పోలీస్ కానిస్టేబుల్ మీద ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## కన్నీరు పెట్టుకున్న కొండా సురేఖ నివాళి



**హైదరాబాద్ :**తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విషాదంలో మునిగి పోయారు. తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. కన్నీటి పర్యంతం అయ్యారు. దీనికి కారణం– ఎంతో ఆత్మీ యంగా, అపురూపంగా పెంచుకుంటోన్న పెట్ డాగ్ ఆకస్మికంగా మరణించడమే. దీన్ని ఆమె తట్టుకోలేకపోయారు. కన్నీటి నివాళి అర్పించారు.ఆ పెట్ డాగ్ పేరు హ్యాపీ. ఇన్ని రోజులూ తన వెంట తిరుగుతూ సందడి చేసిన హ్యాపీ శాశ్వతంగా దూరం కావడం కొండా సురేఖను తీవ్ర ఆవేదనకు గురి చేసింది. తనను వదిలి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయిన పెట్ డాగ్‌కు ఆమె కన్నీటి నివాళి అర్పించారు. పూలు చల్లి నివాళి అర్పించారు. సాష్టాంగ నమస్కారం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అంత్యక్రియలు చేయించారు.మహేష్ బాబుతో ఎప్పటికీ నటించనని చెప్పిన ఏకైక స్టార్ హీరోయిన్ ఆమెపెంపుడు జంతువులు అంటే కొండా సురేఖకు చాలా ఇష్టం. ఆ ఇష్టంతోనే చాలాకాలంగా ఈ పెట్ డాగ్‌ను పెంచుకుంటోన్నారు. మంత్రిగా ఎంత పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ ఇంటికి రాగానే తన చుట్టూ తిరుగుతూ సందడి చేసే హ్యాపీని చూస్తే మానసికంగా ఎంతో ప్రశాంతత కలుగుతుంటుందని చెప్పారు కొండా సురేఖ.హ్యాపీతో కొండా సురేఖకు ఆత్మీయ అనుబంధం ఉంది. ఈ ఉదయం ఆకస్మికంగా హ్యాపీ చనిపోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. కన్నీటి పర్యంతం అయ్యారు.

# సనాతనం కామెంట్స్..ఉదయనిధికి సుప్రీం ఊరట!



**తమిళనాడు:** సనాతనం అంటే ఒంటికాలుపై లేస్తారు డీఎంకే నేతలు. తమిళనాడులో ఇప్పుడంతా అక్కడ హిందీ భాష, డీలిమిటేషన్ పై సమరం నడుస్తోంది. తమిళ యువ దంపతులు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలను కనాలని సూచిస్తున్నారు. అలాగే హిందీ భాషపై పోరు సాగిస్తున్నారు తమిళ నేతలు. దేశాన్ని హిందియా చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు. అలాగే వీరికి వ్యతిరేకంగా బీజేపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. వచ్చే ఏడాది అక్కడ ఎన్నికలు ఉండటంతో ఇప్పటి నుంచే అక్కడ రాజకీయ పోరు ప్రారంభమైపోయింది.తమిళనాడులో హై వోల్టేజీ పాలిటిక్స్ నడుస్తున్న ప్రస్తుత టైంలో డీఎంకే యువనేత ఉదయనిధి ఆ మధ్య సనాతనంపై చేసిన ఘాటు వ్యాఖ్యలకు భారీ ఊరట లభించింది. 2023 సెప్టెంబర్ లో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సనాతన ధర్మాన్ని డెంగీ, మలేరియాతో పోల్చారు. వాటిని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఆ తర్వాత సైతం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. కులం, మతం ఆధారిత వివక్ష, సామాజిక అన్యాయాలను మాత్రమే తాను విమర్శించానని చెప్పారు.ఉదయనిధి వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, బీజేపీ మండిపడ్డాయి. దేశంలోని పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక, జమ్మూ కాశ్మీర్ లల్లో ఎఫ్ఐఆర్ లు రికార్డు అయ్యాయి. దీన్ని సవాల్ చేస్తూ ఉదయనిధి స్టాలిన్.. సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆ కేసులన్నింటినీ ఏకీకృతం చేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా విచారణ చేపట్టింది సుప్రీం ధర్మాసనం. ఉదయనిధి తరఫున సీనియర్ అడ్వొకేట్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. అనేక రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న ఎఫ్ ఐఆర్లతో పాటు బిహార్ లో కొత్తగా ఫిర్యాదులు దాఖలయ్యాయని బెంచ్ దృష్టికి తీసుకొచ్చారు. నుపుర్ శర్మ సహ ఇలాంటి కేసుల్లో సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను ఈ సందర్భంగా సింఘ్వీ ప్రస్తావించారు.ఈ విషయాన్ని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ తో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం తీవ్రంగా పరిగణలోకి తీసుకుంది. కొత్త ఎఫ్ఐఆర్ లు, కేసులు నమోదు చేయవద్దని ఆదేశించింది. ఒక వేళ ఎఫ్ఐఆర్ లు నమోదు చేయాల్సి వస్తే తమ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. అనంతరం విచారణను ఏప్రిల్ 28వ తేదీకి వాయిదా వేసింది.

# లగచర్ల,హకీంపేట భూసేకరణపై హైకోర్టు సంచలన తీర్పు!

**హకీంపేట:**లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ భూములకు సంబంధించిన భూసేకరణ నోటిఫికేషన్ ను రద్దు చేసింది. లగచర్ల, హకీంపేట భూసేకరణపై స్టే విధించింది. భూసేకరణ నోటిఫికేషన్ లో ఉన్న 8 ఎకరాల వరకు ఉన్న భూసేకరణను ఆపాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.దుద్యాల మండలంలోని లగచర్ల, పోలేపల్లి, హకీంపేట్, పులిచర్లకుంట తండా, రోటిబండ తండాల పరిధిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 1177 ఎకరాల భూసేకరణకు టీజీఐఐసీ ద్వారా ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 534 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా 643 ఎకరాలు పట్టా భూమి ఉందని వెల్లడించారు దుద్యాల తహసీల్దార్ కిషన్.నష్టపరిహారం కింద ఎకరాలకు రూ.20 లక్షలు, 150 గజాల ప్లాటు, ఇంటికో ఉద్యోగం, ఇందిరమ్మ ఇంటి మంజూరుకు వికారాబాద్ కలెక్టర్ రైతులకు



హామీ ఇవ్వడంతో భూసేకరణకు అంగీకరించారు. పోలేపల్లి, హకీంపేట్, పులిచర్లకుంట తండాలో ఇప్పటికే సర్వే పూర్తయింది. పోలేపల్లి రైతులకు నష్టపరిహారం అందించారు. రోటిబండ తండా పరిధిలో ఉన్న 17 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసేందుకు అధికారులను రైతులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుందన్న సంగతి తెలిసిందే.
కాగా, బాధితుల తరఫున హకీంపేటకు చెందిన శివకుమార్ పిటిషన్ వేయగా..అడ్వొకేట్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపించారు. విచారణ జరిపిన జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం.. భూసేకరణపై స్టే విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ..తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది ధర్మాసనం.ఆ మధ్య లగచర్ల రైతుల ఆందోళన రాష్ట్రంలో సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తీవ్రంగా విరుచుకుపడింది. ఆ పార్టీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, పలువురు రైతులు జైలుకు కూడా వెళ్లారు. ఈనేపథ్యంలో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది.

# నెల్లూరు పెద్దారెడ్డికి సిట్ కష్టాలు.. ఎంపీ సంతకం ఫోర్జరీ కేసులో అరెస్టు తప్పదా?



**నెల్లూరు :**కూటమి ప్రభుత్వంలో వైసీపీ నేతలపై వరుస కేసులు నమోదవుతున్నాయి. గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన నేతలు ఎవరినీ వదిలిపెట్టేలా లేరని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మాజీ మంత్రులు రోజా, కొడాలి నాని, జోగి రమేశ్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారిపై కేసులు నమోదు చేస్తున్న ప్రభుత్వం.. తాజాగా మరో మాజీ మంత్రి, నెల్లూరు పెద్దారెడ్డి కాకాణి గోవర్దన్ రెడ్డిపై ఫోకస్ చేసింది. గతంలో ఆయనకు వ్యతిరేకంగా నమోదైన ఫోర్జరీ కేసుపై దర్యాప్తునకు రెండు రోజుల క్రితం సిట్ వేసింది. పది మంది పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం కాకాణిపై ఉచ్చు బిగించేలా కదులుతోందని ప్రచారం జరుగుతోంది. 2021లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేసి సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి గ్రావెల్ కొల్లగొట్టారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డికి సంబంధం ఉందని గతంలో ఆరోపణలు వచ్చాయి. అయితే అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ఉండటం, సర్వేపల్లి శాసనసభ్యుడిగా మంత్రిగా కాకాణి ఉండటంతో ఆయనపై చర్యలకు పోలీసులు వెనకడుగు వేశారని చెబుతున్నారు. అయితే ఈ విషయంలో తప్పు చేసింది ఎవరో తేల్చాలని ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించడం.. కేసు పెట్టిన ఎంపీ మాగుంట కూడా టీడీపీలోనే ఉండటంతో కాకాణికి ఇబ్బందులు తప్పవనే ప్రచారం జరుగుతోంది.సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి గ్రావెల్ తరలించిన విషయమై అప్పట్లో ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా ఉద్యమించారు. ఆయన పోరాటం వల్లే అప్పట్లో గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్న వాహనాలను అడ్డుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అప్పట్లో పోలీసులు ఎంపీ మాగుంటను కూడా నిందితుడిగా చూపుతూ ఆయనకు నోటీసులిచ్చారు. ఆయన పేరుతో గ్రావెల్ తరలించడంతో పోలీసులు ఆయనను నిందితుడిగా చేర్చాల్సివచ్చిందని చెబుతున్నారు. దీంతో అసలు విషయం వెలుగుచూసింది. పోలీసులు నోటీసులు అందుకున్న మాగుంట కంగుతిన్నారు. తనకు తెలియకుండా తన పేరుతో గ్రావెల్ ఎలా తరలిస్తారని పోలీసులు, మైనింగు అధికారులను నిలదీశారు. దీంతో సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి మట్టిని తరలించేందుకు అనుమతులు ఇవ్వాలని మాగుంట రాసిన లేఖ బయటపడింది. అయితే ఆ లేఖలో ఉన్న సంతకం తనది కాదని గ్రహించిన మాగుంట వెంటనే ఫోర్జరీ కేసు పెట్టారు. అయితే అప్పటి మంత్రి కాకాణి ఈ కేసు దర్యాప్తు ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.అయితే వైసీపీ ప్రభుత్వం అండ చూసుకుని కోట్లాది రూపాయల గ్రావెల్ కొల్లగొట్టిన కాకాణిని వదిలిపెట్టకూడదనే ఉద్దేశంతో టీడీపీ నేతలు ఈ కేసును మళ్లీ తెరపైకి తెచ్చారు. దీంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. బాపట్ల ఎస్పీ పర్యవేక్షణలో బాపట్ల డీఎస్పీ విచారణాధికారిగా పది మంది పోలీసు అధికారులతో సిట్ వేసింది. ప్రభుత్వ ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన సిట్ పోలీసులు, వెంకటాచలం పోలీసుస్టేషన్ తోపాటు నెల్లూరు ఇరిగేషన్ కార్యాలయంలోనూ రికార్డులను స్వాధీనం చేసుకుంది. మాగుంట సంతకాలను ఫోర్జరీ చేసింది ఎవరు? అనే విషయమై లోతుగా దర్యాప్తు జరుపుతోంది. అయితే ఈ కేసులో అన్నివేళ్లూ మాజీ మంత్రి కాకాణినే చూపుతున్నాయని అంటున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం నెక్ట్స్ టార్గెట్ కాకాణి అంటూ ప్రచారం జరుగుతోంది.

# ఆపరేషన్ ఆకర్ష్... జనసేన పక్కా వ్యూహం.. !

**పిఠాపురం:**ఆపరేషన్ ఆకర్ష్.. రాజకీయాల్లో తరచుగా వినిపించే మాట.. నాయకుల నోటి నుంచి తరచుగా వినబడే మాట కూడా. పాలిటిక్స్‌లో ఇది కామనే. పైగా.. ప్రత్యర్థి పార్టీలను లైన్‌లో పెట్టుకునేందుకు.. వాటి బలాన్ని తగ్గించేందుకు కూడా.. ఆపరేషన్ ఆకర్ష్ మంత్రం పార్టీలకు కామన్‌గా మారి పోయింది. ఇప్పుడు ఈ మంత్రాన్నే జనసేన పార్టీ కూడా పఠిస్తోంది. పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. చాలా మంది తటస్థ నాయకుల నుంచి.. టీడీపీలోకి, బీజేపీలోకి చేరేందుకు ఇష్టపడి నాయకులు ఉన్నారు.ఇలాంటివారు.. ప్రత్యామ్నాయంగా జనసేనవైపు చూస్తున్నారన్నది కొన్నాళ్లుగా జరుగుతున్న చర్చ. ఇప్పు డు ఇలాంటి వారిని పిలిచి మరీ పార్టీలో చేర్చుకునేందుకు జనసేన పక్కా వ్యూహం రెడీ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 14న జనసేన ఆవిర్భావ సభను ఏర్పాటు చేస్తున్నారు. నేరుగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. సొంత నియోజకవర్గం పిఠాపురంలోని చిత్రాడి ప్రాంతంలో



నిర్వహిస్తున్న ఈ ఆవిర్భావ సభ వేదికగా సుమారు 10 మంది వరకు నాయకులను పార్టీలో చేర్చుకునే అవకాశం ఉందన్న సంకేతాలు వస్తున్నాయి.వీరిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే. వైసీపీ నాయకుడు పెండెం దొరబాబు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈయనతోపాటు.. గాజువాక మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు తిప్పలనాగిరెడ్డి, ఆయన తనయుడు కూడా చేరుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇక, గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు మేకతోటి సుచరిత కూడా.. జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్టు సమాచారం. అలానే.. విజయవాడకు చెందిన మరో వైసీపీ నాయకుడు కరాడా జంప్ చేస్తారన్న ప్రచారం ఉంది. అలాగే.. ఓ కీలక మహిళా నేత, కాపు సామాజిక వర్గానికి చెందిన వైసీపీ మాజీ నాయకురాలు కూడా.. జనసేన తీర్థం పుచ్చుకుంటారని తెలుస్తోంది.ఇలా.. కీలకమైన 10 మంది నాయకుల వరకు .. జనసేన తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయినట్టు సమా చారం. వీరందరికీ ఆవిర్భావ సభా వేదికగా.. పవన్ కల్యాణ్ కండువా కప్పుతారన్న చర్చ జరుగుతోంది. ఆయా నాయకులతో ఇప్పటికేమాటా మంతీ కూడా అయిపోయిందని.. కేవలం కండువాకప్పడమే తరువాయని అంటున్నారు. ఇదే జరిగితే.. వైసీపికి భారీ ఎదురు దెబ్బ లేదని తెలుస్తోంది.

## బిఆర్ఎస్ జిల్లాధ్యక్షుడిగా ఆనంద్ బాబు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** తెలంగాణా రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నియామక పత్రం అందించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్(డి) పార్టీని బలోపేతం చేయడం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని అనుబంధ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, కొత్తగా ఆవిర్భవించిన రాజకీయ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు దొంగహామీలు ఇచ్చి గద్దెనెక్కి హామీలు అమలు చేయలేక ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. హామీల అమలు కోసం ప్రజల పక్షాన ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రమేష్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం ఇంచార్జి ఎదురు నర్సింగ్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఏవైనా విజయం బిజేపి దే

### -రామగుండం బిజేపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖనిలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి. ఈ సందర్భంగా కందుల సంద్యారాణి మాట్లాడుతూ, ఈ విజయం పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి నాయకత్వంలో పట్టభద్రుల అభివృద్ధికి బిజేపి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ విజయోత్సాహాన్ని ప్రదర్శించారు. ప్రజలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య , మిట్టపల్లి సతీష్,కోడూరి రమేష్, క్యాతంవెంకటరమణ,పంగ రవి,మామిడి వీరేశం, తోట కుమారస్వామి, అందె రాజకుమార్,దాసరి ఉషాలు,మెరుగు శ్రీనివాస్ ,బూడిద రమేష్,జక్కుల ప్రవీణ్, కుర్ర రాజేందర్,అంకర్ భరత్, భాషబోయిన వాసు,గంగరాజు, మాదారబోయిన రాకేష్,సాయి పవన్,ఆకాష్ ,హర్ష,బియ్యాల మహేందర్,భాస్కర్,జక్కుల పద్మ, అపర్ణ,గడ్డం శ్వేతప్రియ, పట్టభద్రులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పై అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న చాంద్ పాషా పై చర్యలు తీసుకోవాలి




**కూకట్ పల్లి మార్చ్ 06 (ది క్రైమ్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సంబంధించిన ఫోటోలు మార్ఫింగ్ చేసి వివిధ సామాజిక మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడుతున్న బిఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ అనుచరుడు చాంద్ పాషా అనే వ్యక్తి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ గురువారం కెపిహెచ్బి సి.ఐ రాజశేఖర్ రెడ్డి కి ఫిర్యాదు ఇచ్చిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాపరెడ్డి, బి.సంజీవ్ రావు, తూము వినయ్ కుమార్, ఓబీసీ సెల్ చైర్మన్ మేకల మైఖేల్, దేవ సహాయం, రవి, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, పిడికిటి గోపాల్ చౌదరి, గిరి నాయుడు, బచ్చుమల్లి, తదితర కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### -ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి




**జగిత్యాల( ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి) :** ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు సేవలాందిస్తూ సత్వర న్యాయం జరిగేలా పోలీసులు కృషి చేయాలనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాల ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిల ప్రాముఖ్యత, వాటి పట్ల అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఎస్పీ వెంట కొడిమ్యాల ఎస్సై సందీప్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు...

# రైస్ మిల్లు వ్యర్థాలతో ఇబ్బందులు పడుతున్న దళితవాడ

**-దళితుల పాలిట శాపంగా మారిన శ్రీ లక్ష్మీ రైస్ మిల్**

**-ఏసీ గదులకే పరిమితమైన జిల్లా అధికారులు**

**-గ్రామ పౌరులు ఫిర్యాదు చేసిన రైస్ మిల్లు యజమాని పైన చర్యలు తీసుకొని సంబంధిత అధికారులు**






**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో దళిత వాడలో సుమారు 100 కు పైగా దళిత కుటుంబాలు నివసిస్తున్నారు. దళిత వాడ పక్కనే శ్రీలక్ష్మి మాడ్రన్ రైస్ అండ్ ఆయిల్ మిల్ ఆనుకొని ఉంది. ఆ రైస్ మిల్ నుండి వెలువడే పొగ , దుమ్ము ధూళి లాంటి వ్యర్థాలతో దళిత వాడ ఆవరణ మొత్తం కాలుష్యం గా మారుతుంది. గత కొన్ని ఏండ్లు గాఆ వాడ లోని ఇండ్లు,ఇండ్ల లోనీ తిండి పాత్రలు, కట్టుకునే బట్టలు సైతం రైస్ మిల్లు వ్యర్థాలతో నిండిపోతున్నాయి. తినే అన్నం తాగే నీళ్లలో కూడా వ్యర్థాలు చేరుతున్నాయి. చుట్టూ ఉన్న ప్రాణవాయువును అందించే మొక్కలు,చెట్లను కూడా రైస్ మిల్లు వ్యర్థాలు కమ్మి వేస్తున్నాయి. దీంతో ఆ వాడలో నివసిస్తున్న ప్రజలు దగ్గు దమ్ము, దురద వంటి చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. అంతేకాకుండా కంటి సమస్యలతో పాటు తరచు అనారోగ్యానికి గురవుతున్నారు. రైస్ మిల్ యజమాని మాత్రం సంపాదనే ధ్యేయంగా సంబంధిత అధికారుల అండదండలతో గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీని అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు మాత్రమే రైస్ మిల్లును అక్కడి నుండి మార్చి వేస్తానని దుమ్ము ధూళి పొగ రాకుండా మరమ్మత్తులు చేపిస్తానని అధికారులను ప్రజలను నమ్మించబలికి అధికారులు తిరిగి వెళ్ళగానే రైస్ మిల్లును తిరిగి నడిపిస్తున్నాడు. బాయిలర్ రైస్ మిల్ కావడం వలన ప్రజలందరూ కూలి పనులకు వెళ్ళగానే రైస్ మిల్లును గుట్టుచప్పుడు కాకుండా నడిపించడం వల్ల ప్రజల ఇండ్లలోకి దుమ్ము ధూళి ప్రవేశిస్తుంది. కావున సంబంధిత అధికారులు శ్రీ లక్ష్మీ మాడ్రన్ రైస్ అండ్ ఆయిల్ మిల్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఏసీ గదులను వీడి దళిత వాడల్లో రైస్ మిల్లు వ్యర్థాలతో ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గమనించి తక్షణమే రైస్ మిల్ యజమాని పైన చర్యలు తీసుకోవాలని లేదంటే దళితవాడలోని కుటుంబాలకు వేరేచోట ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైస్ మిల్ యజమానిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది అని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్ అన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా బీమా చెక్కు అందజేత

**బీమా అనేది ప్రతి ఒక్కరికి అవసరం**



**పెద్దపల్లి, మార్చి 6 ( ది క్రైమ్ న్యూస్) :** ప్రస్తుతం ప్రతి ఒక్కరి ప్రణాళికలో బీమా ఎంపిక అనేది చాలా ముఖ్యం ఆరోగ్య బీమా అనారోగ్యం, గాయాలు మరియు ప్రమాదాల ఖర్చులను తగ్గిస్తుంది. ఒక విపత్తు సంఘటన లేదా దీర్ఘకాలిక అనారోగ్యం నుండి వచ్చే వైద్య ఖర్చులు చాలా ఎక్కువగా ఉండటం అసాధారణం కాదు, ఇది చాలా మంది దివాలా తీయడానికి దారితీస్తుంది. ప్రామాణిక వైద్య ఖర్చులు మరియు వైద్యుల సందర్శనలు కూడా ఖరీదైనవి మరియు చాలా మందికి భరించడం కష్టం రోడ్డు మీద వెళ్తున్నప్పుడు ప్రమాదం ఎప్పుడు ఎలా వస్తుందో ఊహించలేం. చిన్న సంఘటన జరిగినా కొన్నాళ్లపాటు పనిచేసేందుకు ప్రమాదం పెద్దదైతే కొన్ని నెలలపాటు ఇంటికే పరిమితం అయ్యే అవకాశమూ ఉంది. మరి, ఆదాయం ఎలా? ఇలాంటి సందర్భాల్లోనే వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీలు ఆదుకుంటాయి. అలాంటి సంఘటన ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గ్యానవేనా శ్రీనివాస్ ఒక సంవత్సరం క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లో హరిపురం గ్రామ మాజీ సర్పంచ్ అయినా గుండేటి మధు ఏజెంట్ ఆధ్వర్యంలో 65000 పాలసీ తీసుకోవడం జరిగింది. ఇటీవల కాలంలో ప్రమాదవాషత్తు మృతి చెందడు గ్యానావేన శ్రీనివాస్ మరణం ఆక్సిడెంటల్ క్లెయిమ్ కింద శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా 22,00,000 /- అక్షర ల ఇరవై రెండు లక్షల రూపాయలనూ ఏక మొత్తం లో ఇచ్చి అదే విధంగా. నామిని అయినా గ్యానవేనా భూమక్కా కి నెలకు 9000/- రూపాయల చొప్పున పెన్షన్ 2039 వరకు అంటే 172 నెలలు (14సంవత్సరలు ) అందించడం జరుగుతుంది అంటే మొత్తం 37,00,000/-.. ముప్పై ఏడు లక్షలరూపాయలు ఆ కుటుంబం కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు ద్వారా అందజేశారు ఈ కార్యక్రమం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి శ్రీరామ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ మాజీ ఎంపీపీ బాలాజీ రావు కర్రే కుమారస్వామి ఎరవెల్లి రామారావుఓజ్జా శ్రీనివాస్ మినుపల సాగర్ రావు షబ్బీర్, సుమలత శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధులుఏ జి యం అట్లా సురేష్ ఆర్ యం సతీష్, బ్రాంచ్ మేనేజర్స్ గుర్రం శివ, అనిల్, శివ, హరీష్, మహేందర్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు ఏజెంట్స్ ఎంపీపీ పాల రామ రావు,గడ్డం మహిపాల్ రెడ్డి వర్దినేని సంపత్ రావు, శీలం శంకర్, బైరి రవి, జంగా శ్రీనివాస్, భాస్కర్ రావు, జనార్దన్ రెడ్డి, భిక్కు నాయక్, నర్సయ్య, వేణు రావు, దయాకర్, చింతం వెంకటస్వామి, దాసరి అనిల్,తగిగొప్పుల శ్రీనివాస్, ఇల్లాధుల శ్రీనివాస్,మార్క రవికుమార్ మరియు హరిపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జిఓలను సవరించాలి

**-కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించాలి**

**-జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు ఆద్వర్యంలో ధర్నా**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** పెరుగుతున్న నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26000 నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జిఓలను 2024 జనవరి 29న విడుదల చేసిందని, వేతనాలు నిర్ణయం అశాస్త్రీయంగా చేసిందని, ఉన్న కరువు భత్యం (విడిఏ)ను ప్రస్తుతం పొందుతున్న బేసిక్ వేతనంలో కలిపారు తప్ప కొత్త డ్రాఫ్ జిఓలలో ఒక్క పైసా పెంచలేదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జిఓలను సవరించాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించాల్సిన జిఓల కాల వ్యవధి ముగిసి 12 నుంచి 18 సంవత్సరాల కాలం గడిచినా సవరించ లేదన్నారు. దీనితో రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది కార్మికులు, పెద్దపల్లి జిల్లాలోని సింగరేణి, ఎన్టీపీసీ, రైస్ మిల్, రైల్వే, మున్సిపల్, గ్రామపంచాయతీ, ట్రాన్స్పోర్ట్, బిల్డింగ్, ఆర్ ఎఫ్ సి ఎల్, బసంత నగర్, తదితర రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. చివరిసారిగా బిఆర్ఎస్ ప్రభుత్వం 2021లో ఐదు రంగాలకు రూ. 18,019/- గా సవరించి 5 జిఓలను విడుదల చేసి గెజిట్లో ముద్రించకుండా తొక్కిపెట్టి అమలు చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం అంతకంటే తగ్గించి డ్రాఫ్ట్ జిఓలను విడుదల చేయడం అన్యాయమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా పారిశ్రామిక యజమానుల లాభాలను పెంచడం కోసం మాత్రమే కార్మికుల వేతనాలు పెంచడం లేదని, కనీస వేతనాల సలహా మండలిలో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే సిఐటియుతో పాటు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలకు కూడా ప్రాతినిధ్యం కల్పించలేదని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుకొని రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రంలోని కార్మిక సంఘాలను, కార్మికులను ఐక్యం చేసి సమరశీల పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి,జిల్లా సహాయ కార్యదర్శులు ఎం,రామాచారి, సిపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, సిహెచ్, అరవింద్,వివిధ సంఘాల నాయకులు ఎన్, శంకర్, జి, లక్ష్మారెడ్డి, బ్రహ్మచారి, మహేందర్, ఎండి, కాజా , లక్ష్మీనారాయణ, ఉపేందర్, బొంకూరి సాగర్, మల్లేష్, తిరుపతి,మహేష్, గట్టయ్య, చందు, సురేష్, అంబాల లక్ష్మణ్, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** సిజెరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలో నిండిన గర్భిణీ, ఆమె కు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో గురువారం సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ అనసూయ ,డాక్టర్ రామం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ మరియు డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## కాజీపేట టు అగ్ని ప్యాసింజర్‌ని పునరుద్దరించిన ఎంపీ గడ్డం వంశీ

**-హర్షం వ్యక్తం చేసిన ఓదెల మండలం గ్రామ ప్రజలు**




**పెద్దపల్లి,మార్చి 6 ( ది క్రైమ్ న్యూస్ )**గత నాలుగు సంవత్సరాల క్రితం కరోనా టైం లో కాజీపేట టు అగ్ని ప్యాసింజర్ నిలిపివేయాడం జరిగిందని ఆ నిలిపివేసిన పాసింజర్ ను పునర్నిర్మాణం కొరకు గడ్డం వెంకటస్వామి కుమారుడైన గడ్డం వివేక్ కొడుకు పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆద్వర్యం లో ఢిల్లీ పార్లమెంట్ కార్యక్రమంలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరువతో ప్యాసింజర్ పునరుద్ధ రించారాన్నారు ఓదెల మండలం లోని కోలనూరు పొత్కపల్లి ఓదెల గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎంపీ వంశీకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు ఈ ప్రాంత ప్రజలకువరంగల్ జమ్మికుంట హైదరాబాద్ పోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్ అల్లం సతీష్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ పలకల సాగర్ రెడ్డి అల్గివెల్లి రవీందర్ రెడ్డి పలకల కరుణాకర్ రెడ్డి శ్రీమంతుల సదానందంతూడి సమ్మయ్య కృష్ణ బత్తుల సతీష్ తూడి రాజయ్య ఆసరి ఎర్రయ్య మాటేటి సతీష్ నాంసానిపల్లి శంకరయ్య మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సర మొదటి పరీక్ష ప్రశాంతం ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**-ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు /ఉర్దూ/హిందీ పరీక్షకు (97.87%) మంది విద్యార్థులు హాజరు**

**పెద్దపల్లి, మార్చి-06 ( ది క్రైమ్ న్యూస్ )** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4900) మంది హాజరు కావాల్సి ఉండగా, (4796)మంది హాజరు కాగా,(104) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.87 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు.

## సిపిఐ(ఎం) యువజన నాయకులు సంక్రాంతి సతీష్ మృతి

### -నివాళులు అర్పించిన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు





**ది క్రైమ్ న్యూస్ ఖమ్మం మరి జిల్లా ప్రతినిధి (మార్చి 6 ):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామం సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు, యువజన నాయకులు సంక్రాంతి సతీష్ గురువారం అకాల మరణం చెందారు. మరణ సమాచారం తెలుసుకున్న సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు సంక్రాంతి మధుసూదనరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి, పులమాలలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, రాంపూడి రోశయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, తోట నాగేశ్వరరావు, మధు విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, ఉపాధ్యక్షులు మల్లెంపాటి ప్రసాదరావు, ఎస్ఆర్ ఠాగూర్ విద్యా సంస్థల చైర్మన్ సంక్రాంతి రవికుమార్, మల్లెంపాటి రామారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి నర్సయ్య, సంక్రాంతి పురుషోత్తమరావు, సంక్రాంతి చంద్రశేఖర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, కట్టా రాంబాబు, మాదపాటి మల్లికార్జున్, మాదపాటి వెంకటి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చింతనిప్పు ప్రసాద్, బంధువులు స్నేహితులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అవమానం భరించలేక ఆత్మహత్య



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) :** గోదావరిఖని రమేష్ నగర్‌కు చెందిన పల్లెర్ల యశోద (65) అనే వృద్ధురాలు అవమానం భరించలేక గురువారం మధ్యాహ్నం ఇంట్లోని పూజ గదిలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని వన్‌టౌన్ ఎస్ఐ భూమేష్ తెలిపారు. అదే కాలనీకి చెందిన మాశెట్టి కళావతి, ఆమె కోడలు అయిన మా శెట్టి రమ్యశ్రీ కలిసి ఇసురురాయి విషయంలో పల్లెర్ల యశోదను నానా బూతులు తిట్టి, చేతులతో నెట్టి వేయగా, యశోద కింద పడిపోయింది. చుట్టూ పక్కల వారు వచ్చి యశోదను లేపి ఇంటికి పంపించగా, ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్లిన యశోద కళావతి, రమ్యశ్రీ అందరి ముందు బూతులు తిట్టి నెట్టి వేయగా కింద పడటంతో ఆ అవమానం భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని, ఈ మేరకు ఆమె కుమారుడు పల్లెర్ల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉచిత కంటి పరీక్షల క్యాంపును ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, మార్చి 6, (ది క్రైమ్ న్యూస్):**
ధర్మపురి పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘంలో లయన్స్ క్లబ్ ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల క్యాంపును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల క్యంపును ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ధర్మపురి వారిని అభినందిస్తున్నామనీ, వారికి ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సర మొదటి పరీక్ష ప్రశాంతం

### - ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (4900) మంది హాజరు కావాల్సి ఉండగా, (4796)మంది హాజరు కాగా,(104) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, గురువారం రోజు 97.87 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ప్రకటనలో తెలిపారు.

## అత్యాచారానికి గురైన ఆశా వర్కర్‌కి న్యాయం చేయాలి

### -అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్..

### -కలెక్టరేట్ వద్ద ఆశ ఉద్యోగుల నిరసన..



**జగిత్యాల (ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి):** జిల్లాలో అత్యాచారానికి గురైన ఆశా ఉద్యోగి బాధితురాలికి న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టరేట్ ముందు గురువారం ఆశా కార్యకర్తలు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ జిల్లాలోని ఒడ్డె లింగాపూర్ ఆశా కార్యకర్తపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలనిడిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని పట్టుకుని చట్ట ప్రకారం శిక్షించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని వివిధ గ్రామాలనుంచి పెద్ద ఎత్తున ఆశ ఉద్యోగులు తరలి వచ్చి కలెక్టరేట్ ముందు బైటాయించి ఆందోళన చేశారు. ఈ కార్యక్రమానికి వైద్య సిబ్బంది, డాక్టర్లు, స్వాతి లక్ష్మణ్, మాదేషి శిరీషా తదితరులు ఆశాల ఆందోళనకు మద్దతు తెలిపారు.

## స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**ధర్మపురి, మార్చి 6, (ది క్రైమ్ న్యూస్):** స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాన్ని గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను లక్ష్మణ్ కుమార్ కి అందజేసారు. అనంతరం ఈ నెల 10 వ తేదీ నుండి ప్రారంభం కానున్న ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సంధర్భంగా స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించే స్థానిక బ్రాహ్మణ సంఘం పక్కన గల యాగశాల స్థలాన్ని ఆలయ అర్చకులు, అధికారులు, మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ వేద పండితులు, అర్చకులు మరియు ఆలయ అధికారుల సలహాలు, అభ్యర్థనల మేరకు మొదటి సారి స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయం లోపల కాకుండా బయట నిర్వహించడం జరుగుతుందని ఆయన సూచించారు. స్వామి వారి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, మంచినీళ్లు, మొబైల్ టాయిలెట్లు, పార్కింగ్ తదితర అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడ ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని ప్రభుత్వ విప్ అధికారులను కోరారు. ఆగమశాస్త్రం, వేద పండితుల సూచనలు, సలహాల మేరకు, సమయానుకూలంగా కళ్యాణాన్ని పూర్తి చేయాలని, స్వామి వారి కళ్యాణం అనంతరం కూడా అట్టి స్థలం చుట్టూ కంచె వేసి కేవలం స్వామి వారి కళ్యాణం కొరకు మాత్రమే అట్టి స్థలాన్ని వినియోగించాలని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. దానికి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అలయ అర్చకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటిన బీజేపీ

### -కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు చరమగీతం పాడిన మేధావులు

### -కార్యకర్తల కష్టం తోనే ఇది సాధ్యం అయింది

### -కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం - బిజెపి

### -జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటిందని కార్యకర్తల కష్టంతోనే ఈ విజయం సాధ్యమైందని బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సి విజయోత్సవ ర్యాలీ పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి కమాన్ చౌరస్తా వరకు డీజే సౌండ్, బాణాసంచా శబ్దలాతో,కార్యకర్తల నినాదాలా మధ్య నాయకుల నూతన ఉత్సాహంతో సాగిన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ బిఆర్ఎస్ కుమ్మకు రాజకీయాలకు చెరమాగీతం పాడిన మేధావి వర్గం, కష్టపడ్డ కార్యకర్తలకు కృతజ్ఞతలు ధన్యవాదలు తెలియజేసారు, ఇదే స్ఫూర్తితో జిల్లా లోని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుస్తామని, స్థానిక ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేల మధ్య జరిగిన చీకటి ఒప్పందం పెద్దపల్లి ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి , రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ కొప్పుల మహేష్ కూకట్ల నాగరాజు కందుల శ్రీనివాస్ . బిజెపి నాయకులు పల్లె సదానందం, కావేటి రాజగోపాల్, బెజ్జంకి దిలీప్, రాజం మహంత కృష్ణ, ప్రదీప్, చక్రధర్ రెడ్డి, పడాల శ్రీధర్, ఉప్పు కిరణ్, మౌటం నరసింగం, తుడి రవి, అక్క పెల్లి క్రాంతి, కర్ణాకర్, మొలుగూరి రాజా వీరు, సోడా బాబు, సంపత్, గుడ్ల సతీష్, పిట్ట వినయ్, మంతెన కృష్ణ, గాధసి సతీష్, వేణు, ఉమేష్, హరీష్, పోగుల రాజు, మధుకర్, శ్రీను, రాజు, శివ, వంశీ, శ్రీనివాస్, సురేందర్, సంపత్, వెంకటేష్, ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యవర్గం గురువారం ఫ్రెండ్స్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ లో జరిగింది. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ మీడియా అధ్యక్షునిగా మోతుకూరి శ్రీనివాస్ (సాక్షి), ఉపాధ్యక్షులుగా జబ్బర్ ఖాన్ (ఆంధ్రప్రభ), బొల్లవరం విజయానందరావు (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేష్ యాదవ్ (విజయ క్రాంతి), సహాయ కార్యదర్శులు గా మాదరబోయిన కిషన్ (దిశ), మాటేటి కుమార్ (జనం సాక్షి), కోశాధికారిగా గడిపెల్లి అజయ్ (సర్కార్), కార్యవర్గ సభ్యులుగా మత్స్య శివప్రసాద్ (ఈనాడు రూరల్), గువ్వల రమేష్ (వార్త రూరల్), వెల్మరెడ్డి శ్రీనివాస్ రెడ్డి (మనం), శ్రీనివాస్ గౌడ్ (సూర్య వెలుగు), కాటా వినయ్ గౌడ్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, సామాజిక స్పృహతో ఇజాలు లేని నిజాలకు ప్రాధాన్యం ఇస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతుందని అన్నారు. సభ్యుల కు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇల్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ముందుండి పనిచేస్తుందని అన్నారు. మంథని డివిజన్ ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు అనధికారులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కోరారు.

## విద్యార్థినిలకు నోటు బుక్కులు, పెన్నులు అందజేత

### -భద్రకాళి ఆలయ అర్చకులు డాక్టర్ సముద్రాల విజయ సారథి-మాధవి దంపతులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మార్చి 06:- ప్రముఖ అర్చకులు సముద్రాల విజయసారథి దంపతులు విద్యార్థిని విద్యార్థులకు గురువారం పెన్నులు, నోట్ బుక్ లను అందజేశారు. రామగిరి మండలం పన్నూరులో నూతన భవనంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలోని సుమారు 205 మంది పేద విద్యార్థినిలు చదువుచున్నారు. ఈమధ్య కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం సందర్శించిన భద్రకాళి ఆలయ అర్చకులు డాక్టర్ సముద్రాల విజయ సారథి-మాధవి దంపతులు విద్యార్థులందరు మంచి జ్ఞానం సంపాదించి పరీక్షల్లో అత్యుత్తమ గ్రేడులు సాధించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షిస్తు సెంటినరీ కాలనీలోని భద్రకాళి ఆలయంలో పూజ చేసిన బుక్కులు, పెన్నులను, అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన స్వీటు అందజేశారు. ప్రతి విద్యార్థికి హైస్కూల్ దశలో నేర్చుకున్న క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో నిలపెడుతుందని, అమ్మవారి ఆశీస్సులతో అందరు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్పూర్తిగా అందరిని దీవించుతూ నోటుబుక్కులు, పెన్నులు, స్వీటు అందజేశారు. విద్యార్థులందరికీ సౌకర్యాలతో పాటు మంచి చదువు నేర్పుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. మరో 14 రోజులలో పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి దాయక సందేశాన్నిస్తూ 10 గ్రేడ్ సాధించేవరకు కష్టపడి చదవాలని కోరారు. వారికి అన్ని విధాలకు సహాయపడుతు, మంచి చదువు నేర్పుతున్న ఉపాధ్యాయులందరినీ శాలువాలతో సన్మానించి, అమ్మవారి ప్రసాదంగా పెట్టిన పండ్లు అందజేశారు. పాఠశాలలో సహాయకులుగా పనిచేస్తున్న వారందరికీ అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. పాఠశాల ఇన్చార్జి మంజుల మాట్లాడుతూ పిల్లలకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చి వారిలో చదువుపై మరింత శ్రద్ధ కలిగేలా కార్యక్రమం నిర్వహించినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు కృతజ్ఞతలు తెలిపారు.

## డిజిటల్ యుగంలో కేసుల ఆన్లైన్ ఫైలింగ్ అతిముఖ్యం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ



**భూపాలపల్లి, మార్చి - 6:(ది క్రైమ్ న్యూస్):**
నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి అనే అంశాల మీద జిల్లా కోర్టులో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యి సమావేశాల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని మరియు ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ కే. జయరాం రెడ్డి,చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ మెరుగు రవీందర్, స్పెషల్ పి. పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ శ్రీమతి అక్షయ, న్యాయవాదులు ఆనంద రావు , కనపర్తి కవిత, రవీందర్, రజినీకాంత్, ఎన్. ప్రశాంత్, ములుగు కోర్టు న్యాయవాదులు, పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లోనే మందు పార్టీ ....



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 6(ది క్రైమ్ న్యూస్):-** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర పోలీస్ స్టేషన్లో ఇద్దరు బయట వ్యక్తులతో కలిసి మందు పార్టీ చేసుకున్న హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్. పార్టీలు చేసుకుంటూ ఫిర్యాదు దారులకు అందుబాటులో లేని సిబ్బంది. జిల్లా ఎస్పీ విచారణ చేసి పోలీస్ స్టేషన్లో మందు పార్టీ చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల డిమాండ్ చేశారు.

## జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :**
పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం కమిటీ ని గురువారం పెద్దకాల్వల క్యాంపు లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా డి. నిశాంత్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, అసోసియేట్ అధ్యక్షులు గా కృష్ణ, ఉమాపతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా శరత్, భాను ప్రసాద్, సాగర్ రావు, శ్రవణ్, నరేష్, మసీయొద్దీన్, జాయింట్ సెక్రటరీ లుగా తిరుపతి, మౌనిక, అంజలి, సత్యనారాయణ రెడ్డి, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రాజ్ కుమార్, కోశాధికారి గా మారుతి, ప్రచార కార్యదర్శి గా సోనియా, కల్చరల్ కార్యదర్శి గా లలిత, ఈసీ మెంబెర్ లుగా జుహిబ్, కిరణ్ కుమార్, రవి, సతీష్, టి. రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలకు గాను తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ పోరం రాష్ట్ర అధ్యక్షులు సందిలా బలరాం, అసోసియేట్ అధ్యక్షులు శ్రవణ్, టిఎన్ జి వో జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా లతో సత్కరించారు.

## ఇంటి పన్నులు 100% ఇంటి పనులు వసూలు చేయాలి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి06:-** కమాన్ పూర్ మండలంలో 100% ఇంటి పన్నులు వసూలు చేయాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ అన్నారు. మండలంలోని కమాన్ పూర్ గ్రామపంచాయతీ యందు ఆకస్మికంగా పర్యటించి జరుగుచున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలు జారీ చేయడం జరిగినది. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని ఎస్ డబ్ల్యూ ఎం షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమ చేయవలనని ఇంటి పన్ను వసూలు ఈనెల 12 వరకు 100% పూర్తి చేయవలెనని సూచించారు. పంచాయతీ కార్యదర్శి మొదటి ప్రాధాన్యతగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారులను ఇంటికి వెళ్లి సంప్రదించి రెగ్యులర్ చేసుకునేటట్లు అవగాహనా కలిపించేటాట్లు చేయాలనీ ఆదేశించానారు. గ్రామ పంచాయతీ లో నిరంతర పరిశుద్ధ కార్యక్రమల నిర్వహణ, గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మంచి నీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించలని ఆదేశించినారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు. ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించిన చో తగు చర్యలు గైకొనబడునని ఆదేశించారు. సమావేశంలో అంబటి శంకర్ ,బచ్చల ప్రసాద్, రాజ్ కుమార్, అమీనా భాను, జంజర్ల అమల, మొలుమూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్ల కోసం కౌన్సిలింగ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** సింగరేణి సంస్థ సిఇఆర్ క్లబ్ నందు ఆర్జీ-టు ఏరియా, జిడికే- 11 ఇంక్లైన్, ఓసిపి-వన్ ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు చేంజ్ అఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో 565 క్వార్టర్లకు గాను 233 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 127 మంది హాజరైనారు అందులో 108 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనెల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమతా, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, జయ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంట 2024 - 25 కాలానికి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం




**భూపాలపల్లి, మార్చి - 6:(ది క్రైమ్ న్యూస్):** గురువారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన యాసంగి (రబీ) 2024-25 కాలానికి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, డిఎం పౌర సరఫరాల సంస్థ, డిఆర్డిఓ, సహకార, మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతలు పాల్గొన్నారు. సమావేశంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పంట కోత, గున్నీలు, పరికరాల లభ్యత టార్పాలిన్లు, కేలిబర్స్, పాడి క్లీనర్లు సిద్ధం చేయాలని సూచించారు. రవాణా సౌకర్యాలు వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. అలాగే, కొనుగోలు కేంద్రాల్లో పరికరాల లభ్యత, రవాణా సదుపాయాల ఏర్పాటు, అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర అందించే విధానాలు, పంట కోత అనంతరం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసే చర్యలపై సన్నద్ధం గా ఉండాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, డిఆర్డిఓ నరేష్, డిసీఓ వాలియా నాయక్, తూనికలు కొలతల అధికారి శ్రీలత వ్యవసాయ, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు గురైతే వెంటనే 100కు డైల్ చేయండి




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** బెదిరింపులకు గురైతే వెంటనే వంద నంబర్ కు డయల్ చేయాలని షీ టీం ఇన్చార్జీలు అన్నారు.రామగుండం సి.పి ఎస్పై లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి లోని వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ పెద్దపెల్లి వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ అవకాశం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, మార్చి - 6:(క్రైమ్ న్యూస్):** గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్, పట్టణ ప్రణాళిక, పంచాయతి అధికారులతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు, పంచాయతిల పరిధిలో పంచాయతి అధికారులు సమన్వయంతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియకు చెల్లించు మార్కెటింగ్ ఫీజు చెల్లిస్తే దరఖాస్తు దారులకు 25 శాతం రాయితి అవకాశం కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తు దారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ సిటిజన్ యాప్ నుండి చెల్లింపు చేసిన దరఖాస్తు దారులకు మాత్రమే ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ వస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, పంచాయతి కార్యాలయ ఏఓ బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో కీలకం







**-మంత్రివర్యులు శ్రీధర్ బాబు-శైలజ రామయ్యర్ పెళ్లి రోజు సందర్భంగా పరీక్ష సామాగ్రి పంపిణీ**

**-నిరంతరం విద్య కోసం ఆలోచించే నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు**

**- మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు- శైలజ రామయ్యర్(ఐఏఎస్ )ల పెళ్లి రోజు సందర్భంగా అర్జీ-త్రి జిఎం ఆఫీస్ నందు పనిచేసే ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి,లయన్స్ క్లబ్ డైరెక్టర్ బెల్లం శ్రీనివాస్ జ్యోతి దంపతుల సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరికాలని ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీని చందనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా పరీక్ష సామాగ్రి కెరీర్ గైడెన్స్ సంబంధించిన వివరాలతో కూడిన చాట్ ను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ , లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే గొప్ప వ్యక్తి అని, అనేక విద్య సంస్థలు ఏర్పాటుకు కృషి చేస్తూ పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ విద్య, ఉపాధి రంగంలో అనేక అవకాశాలు మెరుగుపరచడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఉండడం చాలా గొప్ప విషయమని, దంపతులు ఇద్దరు ప్రజాసేవలో ఉండడం మన అదృష్టమని తెలిపారు. పదో తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో ఎంతో కీలకం. పాఠాలను కేవలం చదవడం కాకుండా దాని యొక్క భావాన్ని , సారాంశాన్ని అర్థం చేసుకుంటే పరీక్షలు రాయడానికి సులువుగా ఉంటుంది. మనం తీసుకునే నిర్ణయాలె మన జీవితాన్ని నిర్ణయిస్తాయి. అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏలువక ఓదెలు, లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పీఆర్టియూ టిఎస్ నాయకుల సంబరాలు







**- ఎమ్మెల్సీగా శ్రీపాల్రెడ్డి గెలుపుతో విజయోత్సవ ర్యాలీ**

**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ-టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి గెలుపొందడంతో తొర్రూరు డివిజన్ కేంద్రంలో పీఆర్టీయూ-టీ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి మాట్లాడారు. ఉపా ధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్రెడ్డి గెలుపు ఉపాధ్యాయుల ఆత్మగౌరవానికి నాంది అన్నారు. పెండింగ్ డీఏలు, సీపీ ఎస్ రద్దు, ఆరోగ్యకార్డులు, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు, ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సీఆర్టీలకు, కేజీబీవీ, సమగ్రశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ మొదలగు సమస్యల పరిష్కారానికి శాసన మండలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో తొర్రూరు అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు జినుగ విప్లవ్ రెడ్డి, పులి ముత్తిలింగం మరియు డివిజన్ లోని ఇతర మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త నర్సింహారెడ్డి, జీ. శ్రీనివాస రెడ్డి, ఎర్ర పూర్ణ చందర్ ,సంజీవ గంగిశెట్టి రమేష్ కుమార్, వెలిదే సురేష్,గొడిశాల రఘు, పెరుమాండ్ల రమేష్ రాష్ట్ర బాధ్యులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి, మద్ది లింగమూర్తి, చీకటి వెంకన్న,భూసాని సోమయ్య,యస్. ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పదివేల రూపాయలను అందించిన మాజీ సర్పంచ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-**పాలకుర్తి మండలం భామల నాయక్ తండ మాజీ సర్పంచ్ బదవత్ రాజు నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.గురువారం భామ్లా నాయక్ తండాలో అంతర్భాగ మైనటువంటి రాజీవ్ తండాలో జరిగిన లాస్య ఆనంద్ ల వివాహ వేడుకలో పాల్గొని వారినీ ఆశీర్వదించి పేద కుటుంబం అయినందున తన వంతు సహాయంగా 10,000/-రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ రాజు నాయక్ అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలోసర్పంచ్ దంపతులు లక్ష్మి,మాజీ ఉపసర్పంచ్ ఇస్లావత్ తిరుపతి-మౌనిక, కిషన్, విజయ,రాజేష్ మౌనిక, తిరుపతి, సమ్మయ్య,తదితరులు పాల్గొనడం జరిగింది.

## గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విరబూసిన కమలం

**-గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి హవా**

**-రామగిరి మండలం లో ఘనంగా బీజేపీ విజయోత్సవ వేడుకలు**

**-రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు కొండు లక్ష్మణ్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు ఎమ్మెల్సీ సీట్లను బిజెపి గెలవడంతో రామగిరి మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయానికి సహకరించిన ధర్మం వైపు నిలిచిన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఓటర్లందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది బిజెపి కార్యకర్తల విజయమేనని అన్నారు.ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని, ఢిల్లీయే కాదు ఇప్పుడు గల్లి గల్లి లో బిజెపి విస్తరిస్తుందని చెప్పడానికి ఈ విజయమే ఒక నిదర్శనం అని ఆయన అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా అధిక సంఖ్యలో బిజెపి అభ్యర్థులే గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని తెలంగాణ ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు, మహిళా నాయకురాలు రొడ్డ వరలక్ష్మి, నాయకులు కొత్త కమలాకర్, చిదురాల శివ,కందుల రమేష్, గసిరెడ్డి నాగరాజు, నాంసాని మహేష్, ఇరుగురాళ్ల సంపత్, కన్నూరి మోహన్, సాయిరాం బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, మార్చి - 6:(ది క్రైమ్ న్యూస్):** జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతం గురించి చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని, నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా లేదా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటు, మరుగుదొడ్లు, కళాశాలలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని, నిశిత పరిశీలనతో విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. వైద్య సేవల కేంద్రాన్ని పరిశీలించి మందులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైతే తక్షణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వేద విద్య సత్యానికి మార్గదర్శకం

**-ఆమ్నాయవర్ధిని మిత్రబృందం వారిచే నిర్వహణ**

**-మూడో తేదీ నుండి 9వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**-లోక కళ్యాణార్థం నిర్వహించే మహా కార్యక్రమం**

**-బ్రహ్మశ్రీ నల్లగొండ పురుషోత్తమ శర్మ**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** వేద విద్య సత్యానికి మార్గదర్శకంగా నిలుస్తుందని బ్రహ్మశ్రీ వేదమూర్తులు నల్లగొండ పురుషోత్తమ శర్మ తెలిపారు. తెలుగు తెలుస్తుందా గురువారం మంథని పట్టణంలోని శ్రీ శిలేశ్వర - సిద్దేశ్వర స్వామి దేవాలయంలో సంపూర్ణ ఋగ్వేద స్వాహాకార యజ్ఞము నాలగవ రోజు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 3వ తేదీ పాల్గున శుద్ధ చతుర్థి నుండి 9వ తేదీ పాల్గొన శుద్ధ దశమి వరకు ఏడు రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా గురువారం ఉదయం 8 గంటల నుండి ఒంటిగంట వరకు గురు వందనము, నిత్య పూజ, గాయత్రి జప సహిత ఋగ్వేద పారాయణము అలాగే సాయంత్రం 5 గంటల నుండి సుహాసినిలచే స్తోత్ర పారాయణము, ప్రదోష పూజ, బ్రహ్మశ్రీ వేదమూర్తులైన నల్లగొండ పురుషోత్తమ శర్మచే ఆధ్యాత్మిక పారాయణము అనంతరము భక్తులను ఎంతో ఆకట్టుకుంది. అనంతరం తీర్థ ప్రసాద వ చింతలపల్లి ఉమా శంకర్ గణాపాఠి వారి బృందము, బ్రహ్మశ్రీ వేదమూర్తులు ఒజ్జల గణేశావధాని ఆమ్నాయవర్ధిని మిత్రబృందము వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పునీతులు కావాలని వారు కోరారు.

## జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గా నాగెల్లి రాకేష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** పెద్దపల్లి జిల్లా ఫ్లెక్స్ ప్రింటర్స్, ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గా మంథని పట్టణానికి చెందిన నాగెల్లి రాకేష్ గురువారం ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్న దృశ్యా మార్చి 7 న జిల్లాలో ఉన్న ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులు బంద్ చేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి 8 నుండి జిల్లా వ్యాప్తంగా ధరలు పెంచుతున్నట్లు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య అన్నయ్య తీగల పోచమ్మ - లింగయ్య ల కుమారుడు వెంకటేష్ - వాణి ల వివాహం సిఈఆర్ రాణి రుద్రమ్మ దేవి స్టేడియం గ్రౌండ్ లో వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు వారి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత



**ధర్మారం, మార్చి 6 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలంలోని రచ్చపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకుడు బెల్లాల సతీష్ తన జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. తన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సతీష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోల అజయ్, వీరమల్ల నరేందర్, గుండ అనిల్ తదితరులు ఉన్నారు.

## డిహెచ్ఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**పెగడపల్లి,మార్చి, 6 (ది క్రైమ్ న్యూస్):** పెగడపల్లి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో గురువారం దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు మోదుంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి మచ్చ అంజయ్య, ఉపాధ్యక్షుడు మోదుంపల్లి లక్ష్మణ్, ఎండపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి మహంకాళి కిరణ్, మోదం పల్లి నరసయ్య, కోశాధికారిగా ఆరెల్లి కనకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు భుమేశ్వర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగ హక్కులు నేటికీ దళితులకు అందని ద్రాక్ష లాగానే మిగిలాయి అన్నారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా దళితులపై అణిచివేత దాడులు మహిళలపై అత్యాచారాలు హత్యలు కులవివక్షత అంటరానితనం కొనసాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శనిగరపు ప్రవీణ్,మోదుంపల్లి మల్లయ్య,మల్లారపు నరసయ్య,ఆరేపల్లి మల్లయ్య, ఆరేపల్లి రాజయ్య, మోదుంపల్లి అంజయ్య,దీకొండ రాములు, మల్లారపు చిన్న నరసయ్య, మోదుంపల్లి నరసయ్య, మోదుంపల్లి అంజయ్య, మల్లారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా

## బీమా చెక్ అందజేత



**ఓదెల న్యూస్ పెద్దపల్లి:** ఓదెల -మార్చి -6 ( ది క్రైమ్ న్యూస్) ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గ్యానవేనా శ్రీనివాస్ గతం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లో హరిపురం గ్రామ సర్పంచ్ అయినా గుండేటి మధు ఏజెంట్ ఆధ్వర్యంలో 65000 పాలసీ తీసుకోవడం జరిగింది. ఇటీవల కాలం లో ప్రమాదవాషత్తు మృతి చెందడం జరిగింది. గ్యానావేన శ్రీనివాస్ గారి మరణం ఆక్సిడెంటల్ క్లెయిమ్ కింద లిశ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ద్వారా 22,00,000 /- అక్షర ల ఇరవై రెండు లక్షల రూపాయలను ఏక మొత్తం లో ఆ కుటుంబానికి చెక్కు ద్వారా ఇచ్చి అదే విధంగా. నామిని అయిన గ్యానవేనా భూమక్కకు నెలకు 9000/- రూపాయల చొప్పున పెన్షన్ 2039 వరకు అంటే 172 నెలలు (14సంవత్సరలు ) అందించడం జరుగుతుంది అంటే మొత్తం 37,00,000/-.. ముప్పై ఏడు లక్షలరూపాయలు ఆ కుటుంబం కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు ద్వారా ఈరోజు అందజేయ్యడం జరిగింది..ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాజీఎంపీపీ బాలాజీ రావు గారు, కర్రే కుమారస్వామి,ఎరవెల్లి రామారావు, , ఓజ్జా శ్రీనివాస్ , మినుపల సాగర్ రావు , షబ్బీర్, సుమలత, మరియు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ ప్రతినిధులు.అట్లా సురేష్ , సతీష్, బ్రాంచ్ మేనేజర్స్ గుర్రం శివ, అనిల్, శివ, హరీష్, మహేందర్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు ఏజెంట్స్, ఎంపీపీ పాల రామ రావు,గడ్డం మహిపాల్ రెడ్డి వర్ధినేని సంపత్ రావు, శీలం శంకర్, బైరి రవి, జంగా శ్రీనివాస్, భాస్కర్ రావు, జనార్దన్ రెడ్డి, భిక్కు నాయక్, నర్సయ్య, వేణు రావు, దయాకర్, చింతం వెంకటస్వామి, దాసరి అనిల్,తగిగొప్పుల శ్రీనివాస్, ఇల్లాధుల శ్రీనివాస్,మార్క రవికుమార్ మరియు హరిపురం గ్రామ ప్రజల పాల్గొన్నారు. పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ జీవితకాల భరోసాను ఇచ్చిందని కంపెనీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

## మార్చి 8న కరీంనగర్ ర్యాలీని విజయవంతం చేయండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంకేంద్రంలో ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు గెలుపొందిన సందర్భంగా గురువారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుండా నిరుద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు.కాంగ్రెస్ బూటకపు హామీలతో విసుగు చెందిన ప్రజలు బీజేపీ వైపు చూస్తూ శాసనమండలిలో ప్రశ్నించే వ్యవస్థను పంపిస్తున్నందుకు ఓటర్లకు ధన్యవాదములు తెలుపుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తాను చాటాలని కోరుతూ మార్చి 8న కరీంనగర్ లో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,ఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఉప్పులేటి జీవన్,కానుగంటి మధుకర్ రెడ్డి,కామెర వెంకటేష్, రామిడి మహేందర్ రెడ్డి, కసాడి సంపత్,సిరిసిల్ల నర్సయ్య,రేగూరి సుగుణాకర్, బండి స్వామి, బూర్గు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల మహేష్, వీణవంక అంజి, సుతేష్,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పలు రంగాలలో మహిళలను ప్రోత్సహించడం





**-మహిళలకు ఆటల పోటీలు**

**-రామగుండం-త్రీ ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు**

రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:- అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-త్రీ, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సభ్యులకు, కాలనీ మహిళలకు గురువారంనాడు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని యోగా కేంద్రం నందు నిర్వహించిన క్విజ్ ఆటల పోటీలను రామగుండం-త్రీ ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పలు రంగాలలో మహిళలను ప్రోత్సహించడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, సంక్షేమాధికారి ప్రీతి, సేవా కార్యదర్శి మల్లీశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, నిర్వాహకులు మహేందర్, సుధాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి





**-క్రీడలతో మానసిక ఉల్లాసం**

**-మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి. విష్ణువర్ధన్**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)మార్చి 06:-** విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి. విష్ణువర్ధన్ అన్నారు. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బి జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. కళాశాల ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైందానంలో అలుమిని క్రికెటర్లు, కళాశాల యాజమాన్య సహాయంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను ప్రిన్స్పాల్ బి విష్ణువర్ధన్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. టోర్నమెంట్లో పాల్గొంటున్న టీంల సభ్యులను ప్రిన్స్ పాల్ పేరుపేరున పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపొటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. వివాదాలకు తావులేకుండా తటస్థ ఎంపైర్లతో మ్యాచ్లు నిర్వహించాలన్నారు. టీంలను పంపించిన కళాశాలల యాజమాన్యాలకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొంటున్న టీంలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, చక్కటి వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన 12 టీంలు టోర్నమెంట్ పాల్గొంటున్నాయి. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ఫిజికల్ డైరెక్టర్ సింగిళి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్,ఎఇఇ ప్రభాకర్, కాంట్రాక్టర్ శ్రావణ్, పిడి సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సెమీఫైనల్లో మంథని జెఎన్టియు..

మొదటి రోజు జరిగిన రెండు మ్యాచ్లోను మంథని జెఎన్టియు గెలిచి మొదటి సెమీఫైనల్ బెర్తు ఖాయం చేసుకుంది. ట్రినిటి పెద్దపలి జట్టుతో జరిగిన మ్యాచ్లో మంథని జట్టు పది వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ట్రినిటి కేవలం 19 పరుగులే చేసింది. లోడ్ నిఖిల్ 4, గణేశ్ 2, సత్య 2 వికెట్లు తీశారు. మంథని జట్టు 2.3 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 20 పరుగులు చేసింది. అత్యుత్తమ బౌలింగ్ చేసిన లోడ్ నిఖిల కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్లో మంథని జట్టు కొత్తగూడెంకు చెందిన అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలపై 34 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 121 పరుగులకు 9 వికెట్లు కోల్పోయింది. సత్యతేజ 40, కార్తికేయపటేల్ 21 పరుగులు చేయగా క్రాంతి 3. ఉదయ్ ఎసం 2 వికెట్లు తీశారు. తదనంతరం అబ్దుల్ కలాం కళాశాల 87 పరుగులు మాత్రమే చేసింది. సత్యతేజ 3, లోడ్ నిఖిల్ 2, వేణుయాదవ్ 2 వికెట్లు తీశారు. ఆల్ రౌండ్ ప్రతిభచూపిన సత్యతేజ్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఉదయం హెూరాహెూరీగా జరిగిన మ్యాచ్లో అబ్దుల్ కలాం జట్టు రెండు బంతులు మిగిలి ఉండగా ట్రినిటి జట్టుపై ఐదు వికెట్ల తేడాతో గెలిచంది. మొదట బ్యాటింగ్ చేసిన ట్రినిటి జట్టు 16 ఓవర్లలో 6 వికెట్లకు 125 పరుగులు చేసింది. కెప్టెన్ అఫాన్ 40, పవన్ 37 పరుగులు చేయగా అబ్దుల్ కలాం బౌలర్లు విగ్నేష్ మూడు వికెట్లు తీశాడు. అబ్దుల్ కలాం జట్టులో లికిత్ ధోనీ 36 పరుగులు చేయగా అఫాన్ మూడు వికెట్లు తీశాడు. ఆల్ రౌండ్ ప్రతిభ చూపిన విగ్నేషు మ్యాన్ దక్కింది. బహుమతుల ప్రధానం లో అడ్రియాల ప్రాజెక్టు అసిస్టెంట్ మేనేజర్ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.





# బెజ్జెంకిలో బిజెపి నాయకుల సంబరాలు

**బెజ్జెంకి (ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జెంకి మండలకేంద్రంలో ఎమ్మెల్సీలుగా బిజెపి అభ్యర్థులు చిన్న మైల్ అంజి రెడ్డి, మల్కా కొమురయ్యలు ఘనవిజయం సాధించిన సందర్భంగా బిజెపి మండలాధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరివేద మహిపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..... బిజెపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన పట్టభద్రులు, ఉపాధ్యాయులకు బిజేపీ కార్యకర్తలందరికీ ప్రత్యేక కృతజ్ఞతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. మండలాధ్యక్షుడు కొలిపాక రాజు మాట్లాడుతూ..... ఎమ్మెల్సీ ఎన్నికల మాదిరిగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన గెలుపు దిశగా అడుగులు వేస్తూ మండల వ్యాప్తంగా కాషాయజండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకనే కాంగ్రెస్కు పట్టం



కడితే కమిషన్లకు కక్కుర్తి పడి ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో వైఫల్యమై మండల అభివృద్ధిని మరిచి కమిషన్లకు ఎగబడ్డ కాంగ్రెస్ నాయకులు ఇకనైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేని ఎడల ప్రజల పక్షాన నిలబడి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తామనీ హెచ్చరించారు.అనంతరం మండలంలోని ముత్తన్నపేటకు చెందిన బూత్ అధ్యక్షులు గాజ రవి మృతి చెందాగా వారి కుటుంబానికి బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రగాఢ అనుభూతి తెలిపి పార్థివ దేహం పై బిజెపి జెండా కప్పి నివాళుర్పించారు.కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బుర్ర మల్లేశం గౌడ్, మండల సీనియర్ నాయకులు దొమ్మాట రాములు, మండల ఉపాధ్యక్షులు కొత్తపేట రామచంద్రం, గైని రాజు మండల నాయకులు సంఘ రవి, రాచకొండ శ్రీధర్ రావు, సుధీర్ రావు, వడ్లూరి శ్రీనివాస్, ఒగ్గు కనకయ్య ఎమ్మెల్సీ మండల ప్రభారీలు సాన వేణు,దారం సతీష్ రెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గంప రవికుమార్ సోషల్ మీడియా కన్వీనర్ దొడ్ల ప్రశాంత్, బూత్ అధ్యక్షులు గూడ అంజిరెడ్డి బుర్ర కిషన్ గౌడ్, ఐలేని భాస్కర్ రెడ్డి, శీలం వెంకటేశ్, అడుకని వీరేశం,బీరా మహేందర్ రెడ్డి, బుర్ర క్రాంతి కుమార్, కొరివి అమర్నాథ్, ఎలుక శ్రీశైలం, కంది రాజు,కోరుకొప్పుల యాదయ్య గౌడ్, పులి శ్రీకాంత్ గౌడ్, గాండ్ల శ్రీనివాస్, గుంటి సాయి, నవీన్, లక్ష్మరాజం, పోతుల నరసయ్య, బండిపెల్లి శ్రీనివాస్ గౌడ్, శీలం వెంకటేష్, శివ చరణ్, బుర్ర వినీత్,నిమ్మల రవి తేజ,మంద వంశి కొడుముంజ రాజు కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## మహిళలు ప్రతి ఒక్కరూ

# ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 6 (క్రైం న్యూస్)** మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై తప్పని సరిగా ప్రత్యేక దృష్టి సారించి, క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు.మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని నర్సింగాయపల్లిలో ఉన్న ఎం సి హెచ్ లో మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించి క్యాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా కాపాడుకోవాలని సూచించారు. ప్రస్తుతం మన ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. డయాబెటిస్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, విటమిన్ డి 3, విటమిన్ బి12, థైరాయిడ్ వంటి వ్యాధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలను మహిళా ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా వినియోగించుకుని తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అనేది ప్రధాన సమస్యగా మారిందని, దీన్ని ముందుగానే గుర్తించడం ద్వారానే అరికట్టడం సాధ్యమని చెప్పారు.

## గాయనిని పెళ్లాడిన ఎంపీ తేజస్వీ సూర్య



**న్యూఢిల్లీ, మార్చి6(ది క్రైం న్యూస్):** దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీల్లో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివాడు అయ్యాడు. చెన్నైకి చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను మను వాడారు. వీరి వివాహం బెంగళూరులో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు, పలువురు నేతలు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. శివశ్రీ శాస్త్ర యూనివర్సిటీ నుంచి బయో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కాలేజీలో సంస్కృతంలో ఎంఏ పట్టా పుచ్చుకున్నారు. పొన్నియిన్ సెల్వన్ పార్ట్ -2లో కన్నడ వర్షన్‌లో శివశ్రీ ఓ పాట ఆలపించారు. ఆమె యూట్యూబ్ చానెల్‌కు 2 లక్షల మందికిపైగా సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు.

## జానారెడ్డితో సిఎం రేవంత్ భేటీ

### -తాజా రాజకీయాలపై ఇరు నేతల చర్చ



**హైదరాబాద్,మార్చి6(ది క్రైం న్యూస్):** తాజా రాజకీయాల నేపథ్యంలో అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తాననని జానారెడ్డి బుధవారం విలేకరుయాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో ఈ భేటీ ప్రాధాన్యతతలను సంతరించుకుంది. అలాగే ఇటీవలి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించివుంటారని అనుకుంటున్నారు.

## ఎమ్మెల్సీ కావాలని అడగబోను

### -కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్,మార్చి6 (ది క్రైం న్యూస్):** తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కావాలని దేబురించే పరిస్థితి తనకు లేదన్నారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో విలేకరుయా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు. 2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడిరచారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

## ఎక్కడ రేవంత్ బాధ్యతలు తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుపు తథ్యం : కేటీఆర్

**హైదరాబాద్,మార్చి6(ది క్రైం న్యూస్):** కరీంనగర్..నిజామాబాద్..మెదక్..ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ బాధ్యత తీసుకుంటే అక్కడ బీజేపీ గెలుస్తుందని అన్నారు. రేవంత్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ కాంగ్రెస్ భస్మమే అని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో మహబూబ్‌నగర్, మల్కాజిగిరి బాధ్యత తీసుకుంటే.. ఆయా స్థానాల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార బాధ్యత తీసుకుంటే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్‌గా వెళ్తే అక్కడ కూడా బీజేపీనే గెలిచిందని పేర్కొన్నారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి హోదాలో క్యాంపెయిన్ చేశారని చెప్పారు. కానీ అనూహ్యంగా అక్కడ కూడా బీజేపీ అభ్యర్థినే విజయం సాధించారని.. ఇందులో మర్మం ఏమిటో అని సందేహం వ్యక్తం చేశారు. ఈ మర్మం “భడే భాయ్ ఈ చోటే భాయ్” కే తెలియాలని అన్నారు.

## అమెరికా పరిణామాలతో ఆందోళన

### -ట్రంప్ బెదరింపులపై మోడీ స్పందించాలి
### -మోడీతో చంద్రబాబు మాట్లాడాలి
### -విలేకరుయా సమావేశంలో సిపిఐ కార్యదర్శి నారాయణ



**హైదరాబాద్, మార్చి 6(ది క్రైం న్యూస్):** ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక భారతీయులకు రక్షణ లేకుండా పోయిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అమెరికాలో తాజా పరిస్థితిపై ఆయన విలేకరుయాతో మాట్లాడారు. ‘మోడీ వివిధ దేశాల అధినేతలతో సమావేశాలకే పరిమితం అవుతున్నారు.. ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశంగా ఉన్న అమెరికా బెదిరింపులకు దిగడం సరికాదు.. ఇతర దేశాల సంపదను కొల్ల గొట్టేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుంది.. ఎలాన్ మాస్క్ తో డిబేట్ సందర్బంగా వీధి రౌడీ లాగ ట్రంప్ ప్రవర్తన ఉంది.. ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ కు వస్తున్న వ్యతిరేతను భారత్ తరుపున మోడీ ఉపయోగించుకోవాలి.. లేదంటే వంద కోట్ల భారతియుల ప్రయోజనాలను అమెరికా కు తాకట్టు పెట్టినట్లు అవుతుందని నారాయణ అన్నారు. ప్రపంచ పెట్టుబడి దారులంతా ఏకం అయ్యే ప్రమాదం ఉంది.. దీనివిరీద చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పి..మోడీతో ట్రంప్ కు చెప్పించే బాధ్యత చంద్రబాబు తీసుకోవాలని నారాయణ వ్యాఖ్యానించారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను అక్కడి ప్రభుత్వం వెనక్కి పంపిస్తోంది. ఇప్పటికే మిలిటరీ విమానంలో వందలాది మంది భారతీయులకు తిరిగి పంపించింది. ఈ అంశంపై ఇప్పటికే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. ఈ అంశంపై స్పందించారు. అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి ప్రవేశించిన వారిని తొలుత అమెరికా తిప్పి పంపిందన్నారు. వారంతా అమెరికా భద్రతకు ముప్పుగా పరిణమించారని అక్కడి ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

# నెల్లూరు జిల్లాలో వేడెక్కిన రాజకీయం

### -కాకాణి భూ అక్రమాలపై సిట్ విచారణ
### -గ్రావెల్ తవ్వకాలతో కోట్లు వెనకేసుకున్నట్లు ఆరోపణలు



**నెల్లూరు,మార్చి6(ది క్రైం న్యూస్):** వైసీపీ హయాంలో జరిగిన భారీ కుంభకోణం బయటపడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై దృష్టి పెట్టింది. బాధితులు కూడా పెద్దఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారు. ఇప్పటికే పదిమంది అధికారులతో సిట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పర్యవేక్షణాధికారిగా బాపట్ల ఎస్పీ, పరిశోధనాధికారిగా బాపట్ల డీఎస్పీ రెండు రోజులుగా ముమ్మర విచారణ జరుపుతున్నారు. గ్రావెల్ అక్రమాలపై పెద్ద ఎత్తున పోరాటం చేసిన మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. టీడీపీ నేతలపై కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించారనే ఆరోపణలు ఉన్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భారీ భూదందాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. కాకాణి అక్రమ భాగోతాలు బయటకు వస్తున్నాయి. రూ. 230కోట్ల విలువ చేసే పేదల భూములను తన అల్లుడు కంపెనీకి అప్పనంగ దోచిపెట్టినట్లు కాకాణిపై ఆరోపణలు వచ్చాయి. రామదాసుకండ్రిగ ప్రాంతంలో పోర్టు రోడ్డుకు ఆనుకుని ఉన్న భూములను కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనికితోడు స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఒక్కో అవినీతి వ్యవహారాన్ని బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను బెదిరించి, భయపెట్టి ఎకరా భూమి రూ. 15,62,142లు చెల్లించినట్లు కాకాణిపై ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒక్కరోజు ముందు కాకణి అల్లుడి డొల్లకంపెనీకి భూములను గత జగన్ ప్రభుత్వం అప్పగించింది. 2024 మార్చి నెల 16న ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈసీ ఇచ్చిన విషయం తెలిసిందే. మార్చి నెల 15న భూములు అప్పగిస్తూ ప్రొవిజనల్ అలాట్‌మెంట్‌ను ఏపీఐఐసీ ఆర్డర్ మంజూరు చేసింది. భూముల అప్పగింతకు కాకాణి, వైసీపీ పెద్దలు, ఏపీఐఐసీ ఉన్నతాధికారులు చక్రం తిప్పారు. డొల్ల కంపెనీలో రాత్రికి రాత్రే కాకాణి అల్లుడు మన్నెం గోపాలకృష్ణారెడ్డికి సీఈఓ పదవి అప్పగించారు. కాకాణి భూ కుంభకోణాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించడంతో ఇప్పుడు ఒక్కోటి బయటకు వస్తున్నాయి. పెట్టింది. ఈ విషయంపై విచారణ జరిపించి, న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ వ్యవహారంతో నెల్లూరు జిల్లా రాజకీయం ఒక్కసారిగావేడెక్కింది. వైసీపీ హయాంలో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి ఓ వెలుగు వెలుగొందారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో వారెవరికీ నిద్ర కూడా పట్టడం లేదట. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆయన అనుచరులకు ఇప్పుడు ఫోర్జరీ ఉచ్చు బిగుస్తోంది. జగన్ జమానాలో పెద్ద ఎత్తున గ్రావెల్ దందా. కాకాణి అండతో గ్రావెల్ మాఫియా రెచ్చిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌తో సహా చెరువుల్లో పెద్ద ఎత్తున గ్రావెల్ అక్రమ తవ్వకాలు చేపట్టి రూ.వందల కోట్లలో స్వాహా చేశారు. అలాగే ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సంతకం ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తీసుకోవడంతో అప్పట్లోనే కాకాణి అనుచరులపై కేసులు నమోదయ్యాయి.

### కాంగ్రెస్ పాలనలో

# ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరు

**హైదరాబాద్, మార్చి 6(ది క్రైం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగా లేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడిరచారు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొం దరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి తక్షణమే స్కాలర్షిప్ బకా యిలను విడుదల చేయాలని, విదేశీ విద్య పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి పేదలకు విదేశాల్లో చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

**న్యూఢిల్లీ, మార్చి6(ది క్రైం న్యూస్):** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచేస్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తున్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడిరది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య ‘నువ్వానేనా’ అన్నట్టుగా గెలుపు దోబూచులాడిరది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు. మొత్తం 56 మంది పోటీచేయగా, రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కించేందుకు గాను 54 మందిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. చివరకు బీజేపీ అభ్యర్థికే అత్యధిక ఓట్లు వచ్చాయి. గెలుపు కోటాకు అవసరమైన ఓట్లు రాకపోయినా 5వేల పైచిలుకు ఓట్ల ఆధిక్యం ఉండడంతో మూడో ప్రాధాన్యానికి వెళ్లకుండా అంజిరెడ్డి గెలిచినట్టు అధికారులు ప్రకటించారు.

# రైల్వే విద్యార్థినికి వేధింపులు



**చండీఘడ్,మార్చి6(ది క్రైం న్యూస్):** దేశంలో రోజుకు ఎక్కడో ఒకచోట అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతునే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే హర్యానాలో 12వ తరగతి చదువుతున్న అమ్మాయి బలవన్మరణానికి పాల్పడిరది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆమె ప్రాణాలు విడిచింది. ఈ ఘటన గన్నౌర్‌లో చోటుచేసుకున్నది. తమ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు లైంగికంగా వేధించడం వల్లే తన కూతురు ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధితురాలి తండ్రి తెలిపాడు. ఖాన్‌పూర్ కలా న్‌లో ఉన్న భగత్ పూల్ సింగ్ మెడికల్ కాలేజీకి ఆ అమ్మాయి మృతదేహాన్ని పోస్టు మార్టమ్ కోసం జీఆర్పీ పోలీసులు తరలించారు. ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా.. ఆ ముగ్గుర్నీ విచారించనున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఒకర్ని అరెస్టు చేశారు. తుషార్ అనే వ్యక్తిని కోర్టు ముందు ప్రవేశపెట్టనున్నారు. గన్నౌరు నుంచి బో ద్వాల్ మజ్రీ రైల్వే స్టేషన్ల మధ్య రైలు ముందు దూకి విద్యార్థిని సూసైడ్ చేసుకున్నట్లు జీఆర్పీ ఎస్‌హెచ్‌వో జోగిందర్ సింగ్ తెలిపారు. విద్యార్థిని మృతదేహాన్ని ఆమె కుటుంబీకులు గుర్తించారు. తుషార్, కమల్, మంజీత్ అనే ముగ్గురు యువకులు తన కూతుర్ని లైంగికంగా వేధించినట్లు తండ్రి పేర్కొన్నారు. వేధింపులు తట్టుకోలేక తన కూతురు సూసైడ్ చేసుకున్నట్లు తండ్రి తన ఫిర్యాదులో తెలిపాడు. ఐపీసీ, పోక్సో చట్టాల ప్రకారం కేసును నమోదు చేశారు. ఆధార్ కార్డు ప్రకారం బాధితురాలి వయసు 18 ఏళ్లు ఉందని, అంటే ఈ కేసులో పోక్సో చట్టం వర్తించకపోవచ్చు అని గన్నౌరు జీఆర్పీ సురేశ్ కుమార్ తెలిపారు.

# వైభవంగా యాదాద్రీశుడి బ్రహ్మోత్సవాలు

### గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు

**యాదాద్రి, మార్చి6(ది క్రైం న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి సింహ వాహనంపై నరసింహుడు ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరింపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో లక్ష్మీనృసింహుడు భక్తజనుల పూజలు అందుకుంటున్నాడు. కాగా దివ్యాలంకారాలతో చేతిలో పిల్లన గ్రోవితో తన లీలామృత మృధుమధుర గానంతో సమ్మోహన పరుస్తూ ఏకశిఖరవాసుడు మురళీకృష్ణుడిగా భక్తజనులకు దర్శనమిచ్చారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన బుధవారం స్వామివారు శ్రీకృష్ణ అలంకరణలో ప్రత్యేక సేవలు అందుకున్నారు. జగత్తులో మంచిని రక్షించి.. చెడును చెండాడి, చేసేది ఎవరైనా, చేయించేది నేనే అంటూ లోక జనులందరికీ జ్ఞానసంపదలు ప్రసాదించిన శ్రీ కృష్ణుడి అలంకరణలో నారసింహుడిని భక్తులు దర్శించి తరించారు. పల్లకిలో మంగళవాయిద్యాల నడుమ తిరువీధుల్లో ఊరేగించారు. భక్తపారాయణుడు జగద్రక్షకుడు శ్రీ మహావిష్ణువు లోకకల్యాణం కోసం అవతరించిన అవతార రూపాల్లో లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో దివ్య వాహన సేవలు అందుకుంటున్నారు. బుధవారం రాత్రి స్వామి వారు పొన్నవాహన సేవపై తిరువీధుల్లో ఊరేగుతూ భక్త జనులకు దర్శనమిచ్చారు. పొన్న చెట్టు నీడలో చిలిపి కృష్ణుడు చేసిన రాసలీలా వైభవాలు భాగవతంలో పేర్కొన్న రీతిలో వాహన సేవ ఆహ్లాదకరంగా నిర్వహించారు.

పొన్నవృక్షంపై వాసుదేవ స్వరూపమని సకల భక్తులకు ఆశ్రయం కలిగించే వాహన సేవలో స్వామిని భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవాలు ప్రధానార్చకులు నల్లం దీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, అర్చక బృందం, వేదపడిరతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు ప్రతాప నవీనకుమార్‌శర్మ, జూశెట్టి క్రిష్ణ, గజ్వేల్లి రమే?షబాబు, రఘు, పర్యవేక్షకులు నాగుల మహేషగౌడ్ పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యం

### -పి4 సర్వేకు ప్రభుత్వం నిర్ణయం
### -అట్టడుగున ఉన్న కుటుంబాలను గుర్తించే చర్యలు
### -సర్వేపై కార్యాచరణకు ఆదేశించిన కలెక్టర్



**విజయవాడ,మార్చి6(ది క్రైం న్యూస్):** పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ సర్వేకు రూపకల్పన చేయడం జరిగింది.. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి.. వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని.. కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి.. కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరామితుల కచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అన్ని సమన్వయ శాఖల సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.రెండురోజుల పాటు మాస్టర్ ట్రైనర్లుగా ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయ సిబ్బందికి సర్వేపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. టెక్ మాడ్యూల్‌తో పాటు సర్వే విధానాన్ని క్షుణ్నంగా వివరించాలన్నారు. ఇదిలావుంటే జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతనదారులకు పని కల్పించడంలోనూ, దినసరి వేతనం రూ. 300 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశిరచిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. సగటు వేతనం విషయంలో పరిస్థితి మెరుగుపడిందని.. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించడంలో పురోగతి చూపాలన్నారు. రోజుకు సగటున రూ. 300 పొందే హక్కు వేతనదారులకు ఉందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని, పథకం కింద చేపట్టేందుకు గ్రామాభివృద్ధి, వ్యక్తిగత, సామాజిక పనులను గుర్తించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో ఉదయాన్నే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని.. వేతనదారులకు తాగునీరు అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఉపాధి పనులపై ప్రతివారం జిల్లాస్థాయిలో సమీక్ష చేస్తున్నామని.. ఇదేవిధంగా ఎంపీడీవోలు మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. వారికిమజ్జిగను కూడా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో వేసవి కార్యాచరణపై క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో పాటు సందర్శకులకు వేసవి కార్యాచరణలో భాగంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వడదెబ్బ తగిలే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని.. ఈ విషయమై ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. చలివేంద్రాల కార్యకలాపాలను నిరంతరం సమీక్షించాలని, ఒక్క మనుషులకే కాదు.. పశు పక్ష్యాదులకూ తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్లు తదితరాల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటినుంచే గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వడదెబ్బ చికిత్సలకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

# సవక.. సవక.. ట్యాక్స్ ఫ్రీ టెస్లా..? వచ్చేస్తోంది భారత్ లోకి..



**అమెరికా:**అమెరికాలో భారతీయులు ఎగబడి మరీ కొనే కారు ఏది అంటే..? తమ జీవిత కాలంలో కొనాలని లక్ష్యంగా పెట్టుకునే ఆ కారు ఏదంటే..? టెస్లా.. మరి ఇలాంటి కారు భారత్ లోకి ఎందుకు రావడం లేదు..? ప్రపంచవ్యాప్తంగా లగ్జరీ కార్లన్నీ అతిపెద్ద మార్కెట్ అయిన భారత్ లో దుమ్మురేపుతుంటే టెస్లా మాత్రం ఎందుకు రాలేకపోయింది? దీనికి సమాధానం.. భారత్ లో తయారీ నిబంధన.భారత్ లో తయారీ యూనిట్ నెలకొల్పానేది.. అలాగైతేనే అనుమతి ఇస్తామని కేంద్ర ప్రభుత్వం టెస్లాకు విధించిన నిబంధన. అలా కాదు.. మేం ముందుగా బయట నుంచి తీసుకొచ్చి విక్రయిస్తాం.. తర్వాత తయారీ యూనిట్ పెడతాం అనేది టెస్లా ప్రతిపాదన. దీంతో ఇంతవరకు భారత మార్కెట్ లోకి రాలేకపోయింది.డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కు భారత ద్వారాలు తెరుచుకున్నాయి. పైగా మస్క్ ను ప్రభుత్వ సంస్కరణల విభాగం చీఫ్ గా నియమించారు ట్రంప్. ఇటీవల భారత ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో మస్క్ తో భేటీ తర్వాత ఆ సంస్థ భారత మార్కెట్ లోకి వచ్చేందుకు రూట్ క్లియరైంది.ఇప్పుడు టెస్లాకు సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది. అమెరికా నుంచి దిగుమతయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా ఆ దేశంతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. భారత్ మాత్రం తక్షణమే సుంకాలను పూర్తిగా తొలగించడంపై ఆచితూచి స్పందిస్తోంది. ఇరు దేశాల అధికారుల మధ్య ఆటో టారిఫ్‌లు కీలక అంశంగా త్వరలో వాణిజ్య ఒప్పందంపై కీలక చర్చలు జరగనున్నాయి. దీంతో టెస్లా భారత మార్కెట్లోకి రావడం మరింత సులభమైంది.కార్ల దిగుమతిపై ప్రస్తుతం భారత్ 110 శాతం సుంకాలు విధిస్తోంది. మరే దేశంలోనూ ఆ స్థాయిలో సుంకాలు లేవని మస్క్ విమర్శించారు కూడా. ట్రంప్ సైతం ఇదే అంశంపై భారత్ మీద విమర్శలు చేస్తున్నారు. ప్రతీకార సుంకాలు విధిస్తామని కూడా హెచ్చరించారు. అమెరికా వర్గాలు భారత్ లో చాలా రంగాల్లో సుంకాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆటోమొబైల్ రంగంపై జీరో టారిఫ్ అమలవుతుందని భావిస్తున్నారు.భారత్ లో ఏటా 40 లక్షల కార్లు విక్రయిస్తున్నారు. దేశీయ సంస్థలకు ప్రపంచంలోనే అత్యంత రక్షణ కల్పించే మార్కెట్ మనదే. కావడం గమనార్హం. ట్యాక్స్ విషయంలో రిలీఫ్ కల్పిస్తే టెస్లా అనుకున్నదాని కంటే తక్కువ ధరకే భారత రోడ్లపైకి రావొచ్చు.

# పాలిటిక్స్ సరే.. 'తంబి'ల నుంచి చాలానే నేర్చుకోవాలి!

**ఢిల్లీ :**ఎంత సేపూ... ఒకరినొకరు విమర్శించుకోవడం, ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడం వంటివి ప్రత్యర్థి పార్టీలకు చెందిన నాయకులకు, పార్టీలకు కూడా కామనే. విషయం ఏదైనా తన్నుకోవడమే పరమావధి అన్నట్టుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజ కీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. నిష్పక్ష పాతంగా చెప్పాలంటే.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పార్టీలకూ.. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్న విమర్శఎప్పుడూ వినిపిస్తూనే ఉంది. రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేస్తున్నా.. మోడీ ఒక విధమైన ఒత్తిడి తెస్తున్నా.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ.. ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు మాత్రమే ఇది కనిపిస్తుంది.(ఇప్పుడు అది కూడా లేదు).ఇక, అధికారంలో ఉన్న పార్టీలకు.. కేంద్రంపై పోరాడే శక్తి కూడా లేకుండా పోవడం మరో కొసమెరుపు. అయితే.. కేంద్రం అన్యాయం చేస్తోందని మాత్రం చెబుతారు. కానీ, ఉమ్మడి పోరాటాలు, కలిసి కట్టుగా రాష్ట్ర ప్రయోజనాలకు గొడుగు పట్టడం.. ఉమ్మడిగా ఒకే వేదికపై కలిసి మాట్లాడడం వంటివి ఏపీ, తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ప్రత్యర్థి పార్టీలుగా ఉన్న బీఆర్ ఎస్-కాంగ్రెస్, టీడీపీ-వైసీపీలకు ఇప్పటి వరకు తెలియవనే చెప్పాలి. వీలు చిక్కినప్పుడు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడమే పని! కానీ. పొరుగున ఉన్న తమిళనాడు



నాయకులు మరోసారి తమ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో చేతులు కలిపారు.తాజాగా సీఎం స్టాలిన్ అఖిల పక్ష సమావేశానికి పిలుపు ఇచ్చిందే తడవుగా.. కొన్ని గంటల ముందు కూడా .. ఆయనను తిట్టి పోసిన నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ, ఇక, ప్రధాన ప్రత్యర్థి ఏఐఏడీఎంకే, కాంగ్రెస్ వంటి పార్టీలు.. మూకుమ్మడిగా కలిసి వచ్చి.. ముఖ్య మంత్రి చెంతనే కూర్చుని రాష్ట్ర ప్రయోజనాలపై సుదీర్ఘంగా చర్చించారు. అంతేకాదు.. ముక్కలు వేరైనా.. పార్టీలు వేరైనా.. సిద్ధాంత రాద్ధాంతాలు ఎలా ఉన్నా తామంతా తమిళనాడు బిడ్డలమని చాటి చెబుతూ.. తమిళనాడుకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకునే ఏ చిన్న నిర్ణయాన్నయినా.. కలసి కట్టుగా వ్యతిరేకించాలని తీర్మానం చేశారు.

ఏంటా సమస్యలు..రెండు ప్రధాన సమస్యలు తమిళనాట రాజకీయాలను వేడెక్కించాయి. 1) త్రిభాషా సూత్రం. అంటే.. స్థానిక భాషతోపాటు హిందీని నేర్పించడం. దీనిపై కొన్నాళ్లుగా ఇక్కడ రాజకీయ పక్షాలు కేంద్రంపై నిప్పులు చెరుగుతున్నాయి. ఇక, అధికార పార్టీ నేత సీఎం స్టాలిన్ అయితే..కేంద్రానికి సవాళ్లు రువ్వుతున్నారు. తాజాగా అన్ని పార్టీలు(బీజేపీ తప్ప) చేతులు కలిపి.. రాష్ట్ర ప్రయోజనాల ను కాపాడేందుకు కేంద్రంపై పోరాటానికి సిద్ధమయ్యాయి.అదేవిధంగా 2వ సమస్య.. నియోజకవర్గాల పునర్విభజన. 2026లో కేంద్రం ఈ ప్రక్రియ చేపట్టనుంది. అయితే.. ఇది జరిగితే.. ప్రస్తుతం ఉన్న ఎంపీ సీట్లు తగ్గిపోతాయని తమిళనాట పెద్ద ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో దీనిపై కూడా.. రాజకీయ పక్షాలు చేతులు కలిపాయి. ఉమ్మడి పోరుకు రెడీ అయ్యాయి. అంతేకాదు.. బీజేపీ తమ రాష్ట్రానికి కించిత్తు నష్టం చేకూరి ్చనా.. అందరూ కలిసి ఢిల్లీ వెళ్లి పార్లమెంటు ముందు ధర్నా చేయాలని నిర్ణయించడం.. రాష్ట్ర ప్రయోజనాలకు వారు ఇస్తున్న ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తోంది. మరి ఈ తరహా రాజకీయాలు తెలుగు నాట ఎప్పుడు చూస్తామో

# బెంగళూరులో జుట్టు దొంగలు.. కోటి సరుకుతో జంప్!



**బెంగళూరు :**దొంగతనానికి కాదేదీ అనర్హం అన్నట్టుగా కొందరు దొంగలు విచిత్రమైన వస్తువులను ఎత్తుకెళ్తుంటారు. కొందరికి హెూటళ్లలో స్పూన్లు ఎత్తుకురావడం సరదా. ఇక కొందరు ఆడవాళ్లకైతే బట్టల షాపుల్లోకి వెళ్లి చీరలు దొంగతనం చేస్తుంటారు. నాలుగురైదుగురు గుంపుగా వెళ్లి షాపు వాడిని బురిడి కొట్టిస్తారు. ఇక కొందరు దొంగలుంటారు. గుళ్ల ముందు విడిచిన చెప్పులను సైతం దొంగతనం చేస్తుంటారు. దొంగల్లో ఇలా నానా రకాల వెరైటీ దొంగలు ఉంటారు. ఒక్కొక్కసారి వారు చేసే దొంగతనాలు నవ్వు తెప్పిస్తూ ఉంటాయి. అప్పట్లో ఓ వైన్ షాపులో దొంగతనానికి వెళ్లిన దొంగ.. డబ్బులను ఎత్తుకెళ్దామని వచ్చి షాపులో ఫ్రీగా వచ్చింది కదా అని మందును ఫుల్లుగా తాగేశాడు. ఇంకేముంది ఆ షాపులోనే నిద్రలోకి జారుకుని గుర్రుపెట్టి పడుకున్నాడు. తీరా ఉదయం షాపు ఓనర్ వచ్చి పోలీసులకు పట్టించాడు.

ఇలా వెరైటీ దొంగతనాలు కోకొల్లలు. తాజాగా బెంగళూరులో ఓ వింత దొంగతనం జరిగింది. కొందరు దొంగలు జుట్టును కాజేశారు. అయితే ఈ దొంగతనం కామెడీని తెప్పించినా..దీని విలువ మాత్రం అక్షరాల కోటి రూపాయలు. అంటే కాస్ట్ లీ దొంగతనమే అన్నమాట. అసలు ఈ దొంగలకు జుట్టును చోరీ చేయాల్సిన ఆఘాయిత్యం ఎందుకు వచ్చిందో ఘటన లోతుల్లోకి వెళ్దాం..బెంగళూరు లక్ష్మీపూర్ క్రాస్ లోని ఓ గోదాములో విగ్గుల తయారీకి ఉపయోగించే జుట్టును నిల్వ ఉంచుతారు. వీటిని చైనా, బర్మా, హాంకాంగ్ కు ఎగుమతి చేస్తుంటారు. ఈక్రమంలోనే ఆరుగురు దుండగులు వాహనంలో వచ్చి గోదాములోని జుట్టుతో పరారయ్యారు. దీని విలువ 90 లక్షలకు పైమాటే. ఈ ఘటన ఫిబ్రవరి 28న జరగ్గా..లేటుగా బయటకు వచ్చింది. గోదాము యజమాని ఫిర్యాదుతో పోలీసులు కేసు ఫైల్ చేసి విచారిస్తున్నారు.

విగ్గుల తయారీ కోసం జుట్టును కొనుగోలు చేసేందుకు ఈమధ్యనే కొందరు గోదాముకు వచ్చారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన జరిగిందని ఓనర్ చెప్పడంతో.. తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడినట్టు అనుమానిస్తు న్నారు.ఆడవాళ్ల దువ్వుకోగా ఊడిపోయిన చిక్కు వెంట్రుకలకు బోళ్లు ఇవ్వడం మనం చూస్తూనే ఉంటాం. వెంట్రుకలకు బోళ్లు ఇవ్వడమేంటో అనుకుంటాం. కానీ ఆ వెంట్రుకలకు ఎంతో డిమాండ్ ఉంటుంది. ఆడవాళ్లకు వాటిని కొనేవాళ్లు తెలివిగా.. తేలిగ్గా.. బోళ్లు అప్పజెప్పుతారు కానీ ఆ వెంట్రుకలు తులం వందల్లో ఉంటుందట. కిలో వేలు, లక్షల్లో ఉంటుందట. ఆడవాళ్ల జుట్టుకు ఇంత బ్యాక్ గ్రౌండ్ ఉంది కనుకనే బెంగళూరు దొంగల కన్ను జుట్టుపైన పడిందని నవ్వుకుంటున్నారు నెటిజన్లు.

# సొంత జనంపైనే బాంబులు.. దక్షిణ కొరియాలో ఘోరం

**కొరియా:**ఉత్తర కొరియాతో నిత్యం ఉప్పు-నిప్పు వాతావరణం ఉండే దక్షిణ కొరియాలో అనూహ్య ఘటన.. అది కూడా ఉత్తర కొరియా సరిహద్దులో ఓ ఊహించని ప్రమాదం.. ఇదేదో సాధారణ ప్రజలకు సంబంధించినది అయితే ఓకే.. కానీ, ఇందులో సైనిక అంశం ముడిపడి ఉండడమే కీలకంగా మారింది.దాయాది దేశమైన ఉత్తర కొరియా నుంచి ఎప్పుడూ ముప్పు ఎదుర్కొనే దక్షిణ కొరియా సాధారణంగా చేపట్టిన వాయుసేన శిక్షణ కార్యక్రమంలో అపశ్రుతి.. ఆ దేశ యుద్ధ విమానాలు పొరపాటున తమ సొంత ప్రజలపైనే బాంబులు జారవిడిచాయి.ఉత్తర కొరియా-దక్షిణ కొరియా మధ్య సరిహద్దులో కొంత భాగం డీ మిలటరైజ్డ్ జోన్ అనే సంగతి తెలిసిందే. అంటే అక్కడ సైనిక కార్యకలాపాలు ఏవీ సాగవు. ఇలాంటి సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో దక్షిణ కొరియాకు చెందిన ఫైటర్ జెట్ కేఎఫ్-16 బాంబులు వేసింది. అయితే, వారి దేశానికి చెందిన ప్రాంతమే.పోచెయోన్ స్థావరం



నుంచి 8 ఎంకే-82 శ్రేణి బాంబులతో బయల్దేరిన కేఎఫ్-16లో ఈ పొరపాటు జరిగింది. ఉత్తర కొరియా సరిహద్దులకు 25 కిలోమీటర్ల దూరంలో వేయాల్సి ఉండగా.. ఫైరింగ్ రేంజిలో నిర్దేశించిన టార్గెట్లపై కాకుండా దగ్గరల్లోని గ్రామ ప్రజల నివాసాలపై పడ్డాయి. నలుగురికి తీవ్రగాయాలు కాగా.. ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు దక్షిణ కొరియా అధికారులు తెలిపారు. ఈ ఘటన చాలా అనూహ్యంగా పేర్కొన్నారు. తక్షణ స్పందన గ్రూప్ లు స్పందించి విచారణ జరుపుతుందని పేర్కొన్నారు. బాంబు పేలుళ్లకు ఇళ్లు కంపించాయి.. కొన్ని దెబ్బతిన్నాయి. దీంతో ఏమైనా ఆస్తి నష్టం వాటిల్లితే పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.అమెరికా దళాలతో కలిసి..దక్షిణ కొరియాలో అమెరికా సైనిక బేస్ ఉంది. ఉత్తర కొరియాతో పొంచి ఉన్న ముప్పు నేపథ్యంలో దక్షిణ కొరియా దీనికి ఒప్పుకొంది. అటు అమెరికా కూడా ఉత్తర కొరియా కట్టడికి, రష్యాతో తమ దేశ భద్రతకు ముప్పు రాకుండా దక్షిణ కొరియాలో సైనిక బేస్ కొనసాగిస్తోంది. దీని ఖర్చులు భరిస్తోంది. తాజాగా దక్షిణ కొరియా వాయుసేన, సైన్యం సంయుక్తంగా యుద్ధ విన్యాసాలు చేపట్టగా దుర్ఘటన జరిగింది. ఇందులో అమెరికా దళాలు కూడా పాల్గొన్నాయి.

# తీవ్ర విషాదం.. ఒకే ఫ్యాన్‌కు ఉరేసుకుని ప్రేమజంట బలవన్మరణం



**కరీంనగర్ జిల్లా :**ఇద్దరూ ప్రేమించుకున్నారు. వందేళ్లు కలిసి జీవి ంచాలని ఎన్నో కలలు కన్నారు. చివరకు పెద్దలు వారి ప్రేమను అంగీకరించకపోవడంతో ఇద్దరు కలిసి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన కరీంనగర్ జిల్లా చొప్ప దండి మండల పరిధిలో చోటుచేసుకుంది. ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్య చేసుకోవడం రెండు గ్రామాల్లో విషాదాన్ని నింపింది.వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చిత్యలపల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్(24) కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అదే మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన అలేఖ్యతో అరుణ్ కుమార్ కు రెండేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త కొన్నాళ్లకు ప్రేమగా మారింది. రెండేళ్ల నుంచి వీరిద్దరు ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలోనే అలేఖ్యకు పెళ్లి చేసేందుకు వాళ్ల ఇంట్లోని పెద్దలు సంబంధాలు చూస్తున్నారు."తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ హవా! ఆ 2 స్థానాలు కైవసం"ఇంట్లో తమ ప్రేమను చెబితే పెద్దలు ఒప్పుకోరని భావించిన అరుణ్ కుమార్, అలేఖ్యలు కలిసి చనిపోవాలని నిర్ణయించుకున్నారు. తమ పెళ్లి జరగదని భావించిన వారు.. కరీంనగర్ లోని మిత్రుని ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అనాలోచిత నిర్ణయం రెండు నిండు ప్రాణాలను బలిగొంది.

# సికింద్రాబాద్- తిరువనంతపురం జ్యోతిర్లింగ టూర్ ప్యాకేజీ ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే



**సికింద్రాబాద్ :**భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. తిరువణ్ణామలై (అరుణాచలం)- రామేశ్వరం- కన్యాకుమారి పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రవేశపెట్టింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. ఈ నెల 21వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.ఆమెతో నా తొలి ముద్దు ఎప్పటికి మర్చిపోలేను - నాగ చైతన్యసికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.ఈ ప్యాకేజీలో తిరువణ్ణామలై- రామేశ్వరం- మధురై- కన్యాకుమారి, తిరువనంతపురం- తిరుచ్చి- తంజావూరు ఉన్నాయి. తిరువణ్ణామలైలో అరుణాచలేశ్వరుడిని దర్శించుకోవచ్చు. రామేశ్వరం- రామేశ్వర స్వామి ఆలయం, మధురై- మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారి- కుమారి అమ్మన్ ఆలయం, వివేకానంద రాక్ మెమోరియల్‌ను సందర్శించవచ్చు.తిరువనంతపురంలో అనంత పద్మనాభస్వామి ఆలయం, తిరుచ్చిలో శ్రీరంగనాథ స్వామి దేవస్థానం, తంజావూరులో బృహదీశ్వర ఆలయాలను దర్శించుకోవచ్చు. తంజావూరుతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. అక్కడి నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,250 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,240 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీలో పెద్దలకు 21,880, పిల్లలకు 20,700 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీలో పెద్దలకు 28,440, పిల్లలకు 27,020 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

# కాంగ్రెస్ పార్టీలో మధుయాష్కీ కామెంట్స్ కలకలం!

**హైదరాబాద్ :**సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ క్రమశిక్షణ ఉల్లంఘించిన నేతలపై చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. పార్టీ లైన్ ఎవరు దాటినా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం కామన్ అని అన్నారు.అయితే, తనకైనా.. చిన్నారెడ్డికైనా.. రేవంత్ రెడ్డికైనా ఒకే చర్యలు ఉండాలని మధుయాష్కీ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అని అన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ కావాలనుకున్నవారిలో మల్లన్న కూడా ఒకరు అని మధుయాష్కీ చెప్పారు.అంతేగాక, తీన్మార్ మల్లన్న లేవనెత్తుతున్న అంశాలపై వివరణ



ఇవ్వాల్సింది కూడా సీఎం రేవంత్ రెడ్డేనని మధుయాష్కీ అన్నారు. అయితే, బీసీలకు ఒక న్యాయం, ఇతరులకు ఒక న్యాయం జరుగుతుందని తాను అనుకోవడం లేదన్నారు. మల్లన్న లేవనెత్తుతున్న అంశాలపై పీసీసీ స్వేచ్ఛనివ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన అన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశారు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు.కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా తనను పిలవలేదని మధుయాష్కీ గౌడ్ అన్నారు. కులగణన విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారని మధుయాష్కీ తెలిపారు.తీన్మార్ మల్లన్న ఏమన్నారంటే?కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ఆరోపణలు చేశారు. కులగణనలో అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించారని, ఈడబ్ల్యూఎస్?రక్షించుకోవడానికే కుట్ర పన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ లో ఉంటే ప్రశ్నిస్తున్నాననే సస్పెండ్?చేశారని అన్నారు. తనను బహిష్కరించినంత మాత్రాన బీసీ ఉద్యమం ఆగదని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.అంతేగాక, బీసీ కులగణన తప్పుల తడక అని, అలాంటి ప్రతులను కాల్చడం తప్పా అని మల్లన్న ప్రశ్నించారు. సమగ్ర కుటుంబ సర్వేను కేసీఆర్?పకడ్బందీగా చేశారని ప్రశంసించారు. కులగణనలో అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించారని ఆరోపించారు. బీసీ వర్గాలను అణిచిపెట్టే ప్రయత్నం చేశారని, ఈడబ్ల్యూఎస్?రక్షించుకోవడానికే ఇలా కుట్ర పన్నారని అన్నారు.కులగణన సర్వేకు బాధ్యత తనదేనని సీఎం రేవంత్ ఒప్పుకుంటారా? అని తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు. సర్వే తప్పుని నిరూపించేందుకు తాను సిద్ధమని సవాల్?విసిరారు. రేవంత్ రెడ్డిపై కోమటిరెడ్డి బ్రదర్స్?అనేక విమర్శలు చేశారని గుర్తు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం, తనకొక న్యాయమా? అంటూ నిలదీశారు. అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకే ఉంటుందా, బీసీలకు ఉండదా? అని ఎమ్మెల్సీ తీన్మార్?మల్లన్న ప్రశ్నించారు.

# శ్రీవారి అన్నప్రసాదంలో కొత్త వంటకం లిమిటెడ్ దక్కాలంటే



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. బుధవారం నాడు 63,285 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 20,829 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.11 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఎనిమిది కంపార్ట్‌మెంటల్లో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచివున్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా- శ్రీవారి అన్నప్రసాదం మెనూలో కొత్తగా చేర్చిన మసాలా వడ వడ్డింపు కార్యక్రమాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో స్వయంగా భక్తులకు వడను వడ్డించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడారు. తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత అన్న ప్రసాదం మెనూలో భక్తులకు అదనంగా ఒక రుచికర ఆహార పదార్థాన్ని చేర్చాలనే ఆలోచన కలిగిందని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన అంగీకరించారని అన్నారు.

## రుషికొండ భవనాలపై అనూహ్య ట్విస్ట్

**విశాఖ :**విశాఖ రుషికొండ భవనాలను ఏం చేయబోతున్నారు. జగన్ హయాంలో నిర్మించిన ఈ భవనాల వినయోగం పైన కూటమి ప్రభుత్వం తర్జన భర్జన పడుతోంది. విశాఖ సాగర తీరాన నిర్మానం పూర్తి చేసుకున్న ఈ భవనాలను ఇప్పటికే సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ సందర్శించారు. వినియోగం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇప్పుడు బీజేపీ ముఖ్య నేత విష్ణు కుమార్ రాజు కీలక ప్రతిపాదన చేసారు. ఈ ప్రతిపాదన ఇప్పుడు కూటమిలో చర్చగా మారుతోంది.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖలో రుషికొండ పైన భవనాలు నిర్మించారు. వీటి నిర్మాణం సమయంలో వివాదాలు మొదలయ్యాయి. అయినా.. నాటి వైసీపీ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి చేసింది. విశాఖ రాజధానిగా ప్రతిపాదించిన జగన్.. అక్కడ ఈ భవనాల వినియోగం పైన తన ప్రణాళికలు సిద్దం చేసుకున్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వీటి వినియోగం పైన



చర్చలు జరిగాయి. అనేక ప్రతిపాదనలు తెర మీదకు వచ్చాయి. ఈ భవనాల ను సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ సంద ర్శించారు. అక్కడ విలాసవంతంగా నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాల పైన కీలక వ్యాఖ్యలు చేసారు.ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం ఈ నిర్మాణాల పైన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రుషికొండ భవనాల నిర్మాణాలకు బిల్లులు చెల్లింపు అంశం వివాదాస్పదమైంది. ఇక, ఇప్పుడు తాజాగా బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు కీలక ప్రతిపాదన చేసారు. ఈ భవనాలను విశాఖలో హైకోర్టు బెంచ్ కోసం వినియోగించాలని సూచించారు. ఇప్పటికే కర్నూలు కేంద్రంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. హైకోర్టు బెంచ్ కోసం జిల్లా అధికారులు కొన్ని భవనాలను పరిశీలన చేసారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్నూలులో బెంచ్ ఏర్పాటు పైన ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. ఈ సమయంలోనే విశాఖ కేంద్రంగా హైకోర్టు బెంచ్.. అందునా రుషికొండ భవనాల్లో ఏర్పాటు పైన విష్ణుకుమార్ రాజు చేసిన వ్యాఖ్యలు కూటమిలో ఆసక్తి కర చర్చగా మారాయి.

## కొత్త రేషన్ కార్డులపై అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల ప్రకటన

**అమరావతి :**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూ టమి ప్రభుత్వం.. పరిపాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టింది. దీన్ని విజయవ ంతంగా అమలు



చేస్తోంది.వివిధ రకాల సేవలు, సర్టిఫికెట్ల కోసం సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమ ఇక తప్పినట్టయింది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పాలనాపరమైన సంస్కరణలకు చంద్రబాబు- పవన్ కల్యాణ్ సర్కార్ తెర తీసింది. ఈ క్రమంలో జనవరి 18వ తేదీన వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభించింది.దీన్ని మరింత విస్తరించాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రస్తుతం వాట్సప్ ద్వారా 161 రకాల సేవలు అందుబాటులో ఉంటోన్నాయి. వీటిని 500లకు పెంచాలంటూ ఆయన అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు వారికి సూచనలు ఇచ్చారు.కొత్త రేషన్ కార్డులను కూడా వాట్సప్ ద్వారానే జారీ చేస్తామంటూ గతంలో ఐటీ శాఖ మంత్ర నారా లోకేష్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అధికారులకు సూచనలు సైతం అప్పట్లోనే జారీ చేశారాయన. క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రకటించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను 45 రోజుల్లోనే ఈ కసరత్తు పూర్తి చేస్తామనీ అన్నారు.ఇప్పుడు దీనికి కొనసాగింపుగా పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తాజా ప్రకటన చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో స్పష్టతనిచ్చారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వబోతోన్నామని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇకేవైసీ నిబంధనలను పూర్తి చేస్తామని చెప్పారు.ఇ-పాస్ మిషన్లతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలను సైతం అమర్చుతామని, రాష్ట్రంలో ఉన్న అన్ని బఫర్ గోడౌన్లల్లో ఏఐ కెమెరాల ద్వారా నిత్యావసర సరుకుల రవాణాను పేర్కొన్నారు.

## ఏపీలో ప్రయాణించే 10 రైళ్ల నంబర్లు మార్చిన తూర్పు కోస్తా రైల్వే..!



**అమరావతి :**రైల్వేశాఖలో జరుగుతున్న సంస్కరణల్లో భాగంగా పలు మార్పులు చోటు చేసుకుం టు న్నాయి. వీటిలో భాగంగా ఇప్పుడు తూర్పు కోస్తా రైల్వే ఆంధ్రప్రదేశ్ తో పాటు తమిళనాడు, పుదుచ్చేరి, ఒడిశాలో రాకపోకలు సాగించే 10 రైళ్ల నంబర్లలో మార్పులు చేసింది. తాజా నం బర్ల జాబితాను విడుదల చేసింది. ఆయా రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ తూర్పు కోరుతున్నారు.

# ఇక దువ్వాడ వంతు.. నోటి దురుసుపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు



**గుంటూరు:**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై నోరు పారేసుకున్నారనే ఆరోపణలతో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై రాౖ ష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. దు వ్వాడ మాదిరిగానే సినీ నటుడు పోసానిపై ఇప్పటికే 14 కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో వరుసగా పోసానిని అరెస్టు చేస్తుండగా, ఇప్పుడు జనసైనికులు దువ్వాడను టార్గెట్ చేశారని చెబుతున్నారు. డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జనసేన నేత అడపా మాణిక్యాలరావు గుంటూరులోని నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.
గత ప్రభుత్వంలో నోటికొచ్చినట్లు మాట్లాడిన నేతలు వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు. అప్పట్లో ప్రభుత్వం తమదేనన్న ధీమాతో ఇష్టానుసారం మాట్లాడిన వారు తప్పైపోయిందని ఇప్పుడు నెత్తీనోరు మొత్తుకున్నా ప్రభుత్వం వదలడం లేదు. సినీనటుడు పోసాని క్రిష్ణమురళి ఇదేవిధంగా వ్యవహరించారు. అప్పట్లో తెలిసి తెలియక మాట్లాడేశానని, ఇప్పుడు రాజకీయాలకు దూరంగా ఉంటానని తనను వదిలేయండని వేడుకున్నా ప్రభుత్వం మాత్రం క్షమించలేదు. ఆయనపై నమోదైన అన్ని కేసుల్లో అరెస్టు చేయాల్సిందిగా పోలీసులను ఆదేశించింది. పోసాని ఎపిసోడ్ పై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్న క్రమంలో కూటమి ప్రభుత్వం మరో వైసీపీ నేతను టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందని అంటున్నారు.శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీసుస్టేషన్ తోపాటు మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ, తిరువూరు, నిడదవోలు రూరల్ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఇక గతంలో కూడా ఆయనపై జనసేన, టీడీపీ కార్యకర్తలు ఫిర్యాదులు చేశారు. దీంతో ఎమ్మెల్సీ దువ్వాడను ఏ క్షణంలోనైనా అరెస్టు చేసే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. ఇటీవల ఫ్యామిలీ వార్ తో వార్తల్లో ఎక్కిన దువ్వాడ.. ప్రస్తుతం కుటుంబంలో ఒంటరి అయ్యారు. ఇక ఆయనను టెక్కలి వైసీపీ ఇన్చార్జిగా కూడా పార్టీ తప్పించింది. ఈ క్రమంలో ఆయనపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే పార్టీ మద్దతు లభిస్తుందా? లేదా? అనేది కూడా చర్చకు తావిస్తోంది.

# ఆదికి సెగ.. బీజేపీ నేతల ఉమ్మడి పోరాటం.. !

**అనంతపురం:**బీజేపీ సీనియర్ నాయకుడు, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డికి సొంత పార్టీలోనే వ్యతిరేకత పెరుగుతోంది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ.. ఏడుగురు కీలక నాయకులు పార్టీ అధిష్టానానికి లేఖ సమర్పించినట్టు ఆలస్యంగా వెలుగు చూసింది. సొంత పార్టీలోనే కీలక నాయకు లను పట్టించుకోకుండా.. సొంత వ్యాపారాలను చేసుకుంటూ.. పార్టీకి ఇబ్బందులు సృష్టిస్తున్నారని.. సదరు లేఖలో నాయకులు పేర్కొనడం మరింత వివాదంగా మారింది.ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర బీజేపీలోనూ చర్చగా మారింది. జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి ఆది గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే.. ఆయన ఇటు టీడీపీ నాయకుల తోనూ.. అటు బీజేపీ నేతలతోనూ వివాదాస్పదంగానే వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం. ఫ్లై యాష్ వివాదంలో టీడీపీ సీనియర్ నేత జేసీ దివాకర్‌రెడ్డితో



వివాదానికి దిగిన ఆదినారాయణ రెడ్డి.. నేరుగా సీఎం చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టినా.. తన తీరు మార్చుకోలేదన్న విమర్శలు వున్నాయి.ఇక, బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌కు చెందిన కాంట్రాక్టు సంస్థకు జమ్మలమడుగులో పనులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనిపై నిరసనలు కూడా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఈ వ్యవహారం రాష్ట్ర స్థాయిలో వివాదానికి దారితీసింది. మరోవైపు .. ప్రజలను వదిలేసి.. తన ఆస్తులు పెంచుకుంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేప థ్యంలో ఉమ్మడి కడప, అనంతపురం జిల్లాలకు చెందిన ఏడుగురు బీజేపీ నాయకులు ఆది కి వ్యతిరేకంగా.. అధిష్టానానికి లేఖ సంధించినట్టు తెలిసింది.దీనిలో ఆది చేస్తున్న అక్రమాలు.. ఆయన పోగేసుకుంటున్న ఆస్తుల గురించి కూడా వివరించారు. అంతే కాదు.. ఆదిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కూడా.. వారు డిమాండ్ చేయడం గమనార్హం. పార్టీలో ఎంతో మంది నికార్సయిన నాయకులు ఉన్నారని.. కానీ ఆది కారణంగా ఎవరూ పని చేయలేక పోతున్నా రని వారు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. అయితే.. ఈ వ్యవహారంపై రాష్ట్ర బీజేపీ ఉన్నారు.

# తెలంగాణ ప్రజలకు శుభవార్త..

## సెలవు ప్రకటించిన ప్రభుత్వం




**కర్ణాటక :హైదరాబాద్ :**త్వరలోనే హెూలీ పండుగ రాబోతోంది. పిల్లల నుంచి పెద్దల వరకు ఆనందంగా జరుపుకునే ఈ పండుగ గురించి ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే హెూలీ పండుగను ఎలా సెలబ్రేట్ చేసుకోవాలో ప్లాన్ చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు హెూలీ పండుగకు సిద్ధమవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రంగుల పండుగగా జరుపుకునే ప్రసిద్ధ, ముఖ్యమైన హిందూ పండుగ అయిన హెూలీకి తెలంగాణ సర్కారు సెలవు ప్రకటించింది.తెలంగాణ క్యాలెండర్ ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం హెూలీకి సాధారణ సెలవు ప్రకటించింది.దీనిని రంగుల పండుగ, వసంత పండుగ, ప్రేమ పండుగ అని కూడా పిలుస్తారు.తెలంగాణతో సహా భారతదేశం అంతటా హెూలీ పండుగను గొప్పగా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ రంగులలో మునిగి తేలుతారు. భారత్ లో వసంతకాలం రాకం, శీతాకాలం ముగిం పును కూడా హెూలీ సూచిస్తుంది. రాష్ట్రంలోని పాఠశాలలకు మార్చి 14న హెూలీ పండుగ సందర్భంగా సాధారణ సెలవును ప్రభుత్వం ప్రకటించింది.శ్రీవారి అన్నప్రసాదంలో కొత్త వంటకం-లిమిటెడ్: దక్కాలంటేమార్చి నెలలో మరో నాలుగు సెలవులు కూడా ఉన్నాయి. వాటిలో రెండు సాధారణ సెలవులు కాగా.. మిగిలినవి ఆప్షనల్ హాలిడేస్. మార్చి 21న హజ్రత్ అలీ షహదత్, మార్చి 28న జమాత్ ఉల్-విదా కారణంగా ఆప్షనల్ సెలవు ఉంటుంది. హిందూ ముస్లింలకు ముఖ్య పండుగలు కూడా ఈ నెలలోనే ఉన్నాయి. అవి ఉగాది, రంజాన్ పండుగలు. ఈ పండుగలకు సాధారణ సెలవు ఉంటుంది. మార్చి 30న ఉగాది, మార్చి 31వ తేదీన రంజాన్ పండుగలు వరుసగా వస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థులు పండుగ చేసుకోవచ్చు. మార్చి నెలలో ఆదివారాలు, రెండో శనివారాలు కలిపి 9 రోజుల వరకు సెలవులు ఉన్నాయి.మార్చిలో సెలవుల లిస్ట్ ఇదే..
మార్చి 14 : హెూలీ పండుగ సందర్భంగా ఈ రోజు సాధారణ సెలవును ప్రభుత్వం ప్రకటించింది. ఇది దేశవ్యాప్తంగా కోట్ల మంది జరుపుకునే ముఖ్యమైన పండుగ. రంగులతో ఘనంగా జరుపుకుంటారు.మార్చి 30: ఉగాది అనేది తెలుగు సంవత్సరాది. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక ప్రజలకు నూతన సంవత్సరం. దీన్ని యుగాది అని కూడా పిలుస్తారు. తెలుగు క్యాలెండర్ లో చైత్రమాసం మొదటి రోజు జరుపుకునే పండుగ ఇది. ఈ పండుగ వసంతకాలం రాకను సూచిస్తుంది.మార్చి 31: ఈద్-ఉల్-ఫితర్(రంజాన్) రంజాన్ నెల ముగింపును సూచించే ముఖ్యమైన ఇస్లామిక్ ఫెస్టివల్.

# ఒంటిపూట బడులపై తాజా నిర్ణయం టైమింగ్స్ ఖరారు

**హైదరాబాద్ :**ఎండల తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో, ఒంటి పూట బడుల నిర్వహణ పైన విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. గతం కంటే ముందుగానే ఏడాది ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లల్లో ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే విద్యా శాఖ అధికారులు వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు చేసారు. అయితే, ఎండల తీవ్రత నేపథ్యంలో ఒంటిపూట బడుల పైన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పాఠశాలల నిర్వహణ సమయాలను ఖరారు చేసారు.
ఒంటిపూట బడులుతెలంగాణలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలకు రోజురోజుకూ ఒంటిపూట బడులు నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు మాత్రమే నిర్వహిస్తారు. ఉదయం 8 గంట లకు ప్రారంభమై.. మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సెంటర్లలో మాత్రం పరీక్షలు పూర్తయ్యే వరకూ



మధ్యాహ్న పూట స్కూల్లు కొనసాగేలా నిర్ణయం తీసుకున్నారు.ముందస్తు అమలుఅయితే, తాజాగా ప్రభుత్వానికి వస్తున్న వినతులతో ఈ నెల 10వ తేదీ నుంచే ఒంటి పూట బడుల నిర్వహణ పైన ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది. దీని పైన విద్యా శాఖ అధికారులు అధికారికంగా నిర్ణయం ప్రకటించాల్సి ఉంది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో చివరి వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి.ఇప్పటికే రంజన్ పండగ నేపథ్యంతో తెలంగాణ రాష్ట్రంలోని ఉర్దూ విద్యార్థులకు ఒంటి పూట బడులు ప్రారంభమైనాయి. విద్యా శాఖ నుంచి ప్రభుత్వానికి ఒంటి పూట బడుల పైన నివేదిక సమర్పించారు. ప్రతీ ఏటా తరహాలోనే ఒంటి పూట బడుల పైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నా.. పెరుగుతున్న ఎండల కారణంగా ముందుగానే ప్రకటించాలనే అంశం పైన తుది నిర్ణయం సుకోనున్నారు.కసరత్తుజి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలకు మార్చి 15 నుంచి ఒంటి పూట బడుల నిర్వహణ పైన నిర్ణయం తీసుకున్నారు. దీంతో, తెలంగాణలోనూ ఇదే విధంగా అమలు చేసేలా తొలుత నిర్ణయం తీసుకున్నారు. అయితే, పెరుగుతున్న ఎండలతో 10వ తేదీ నుంచే అమలు పైన కసరత్తు కొనసాగుతోంది. ఈ సారి ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ కూడా హెచ్చరిస్తోంది.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలకు మహా ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు**
**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
**జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**



**భద్రాచలం :** శ్రీ సీతారా మచంద్ర స్వామి కళ్యాణం మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభి ,షేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యా చరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు మరియు ఏరు ఫెస్టివల్ విజయ వంతంగా జరగడానికి అధికారులు కలిసి కట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహి ంచారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారా మచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహిం చాలని అన్నారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా 75% టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. అలాగే లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, సెక్టర్ లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి మరియు పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా జరిగేలా చూడాలని, నాసిరకంగా భారీకేడ్ల నిర్వహణ చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం మరియు పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టే టాయిలెట్లు ఈనెల 31 వరకు పూర్తయ్యేలా చూడాలని, ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళా యిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. అలాగే వాహనాల పారి ్కంగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివా రణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే భక్తులు గోదావ రిలోకి వెళ్లకుండా రిస్కు టీములను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజం ఈత గాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలని, అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియ ంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహ నాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రా లను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురు తున్నం దున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరు తిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందు బాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు బస్టాండ్ నుండి కళ్యాణం జరుగు ప్రదేశానికి రావడానికి ఆటో చార్జీలు అధికంగా వసూలు చేయకుండా పరిమితికి మించి ఆటోలో ప్రయాణించకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఆర్టీవో చూసుకోవాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని, హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో మరియు ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తుల కొరకు జిల్లా నలుమూలలకు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణం వీక్షించడానికి ప్రము ఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు మూడు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాలని, కొత్తగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జి ఎంట్రెన్స్లో దేవస్థానం డిజైన్ లో శిలాఫలకం తయారు చేయించాలని అన్నారు. అలాగే పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం సీతారామ కెనాల్ పనులు జరుగుతున్నందున భక్తులు గోదావరిలోకి వెళ్లి స్నానాలు చేసే అవకాశం లేనందున షవర్ బాతులు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో స్వామివారి కళ్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సీతారామ చంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు చేపడతామని, ఉదయం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బం ది 24 గంటలు అందుబాటులో ఉంచు కొని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయిస్తామని, అలాగే టెంపరరీ టాయిలెట్లు పర్మినెంట్ టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరపున చూస్తావని, కళ్యాణం మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులను అప్రమంతంగా ఉంచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూస్తామని, ఐటీడీఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్న గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన ప్రారంభించడానికి సన్న హాలు చేస్తున్నామని, అలాగే ముక్కోటి ఏకాదశి సమయంలో గిరిజన మహిళల యొక్క స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన వంటకాలు మరియు మిల్లెట్ బిస్కెట్లు కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు నాయకపోడు కల్చర్ కు సంబంధించిన ప్రతిమలు, భక్తులకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో పాటు భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం మరియు పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు. అనంతరం ఈనెల 8వ తారీఖు నాడు జరిగే మహిళా దినోత్సవానికి సం బంధించిన పోస్టర్ను అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు సూదన్, దేవ స్థానం ఈవో రమాదేవి వివిధ శాఖలకు చెం దిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగలో పాల్గొన్న బీజేపీ నాయకులు



**షాద్ నగర్ మార్చ్06'రంగారెడ్డి జిల్లా :**ఫరూఖ్ నగర్ మండలం ఏలికట్ట గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బొడ్రాయి పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, గ్రామస్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, బీజేపీ నాయకులను అందే బాబయ్య గారిని శ్రీ వర్ధన్ రెడ్డి గారిని వంశీ గారిని ప్రశాంత్ ముదిరాజ్ గారిని రవి నాయక్ గారిని సత్కరించి, అభినందనలు తెలిపారు. పండుగ సందర్భంగా గ్రామంలో సంభ్రమశోభిత వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో బీజేపీ కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ బీజేపీ నాయకులు శివ మరియు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు**




**బూర్గంపాడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

## జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ దస్తురాబాద్ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ డి ఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో









**మార్చి 06, 2025-నిర్మల్:** జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ దస్తురాబాద్ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ డి ఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ సెక్యూరిటీ గురించి క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ కార్యక్రమంలో మొత్తం ఐదు జట్లు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే పిల్లల్లో ఆర్థిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు డబ్బు యొక్క పొదుపు, పెట్టుబడి, రిస్క్, దుబారా ఖర్చులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతి, పాఠశాల సిబ్బంది, సి ఎఫ్ ఎల్ వాలంటీర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో చిత్రలేఖన నైపుణ్యాలను అభినందించిన- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ

**ఆర్ట్ మరియు క్రాఫ్ట్ టీచర్ల కృషి అభినందనీయం**




**ఉట్కూర్ మండలం :**ఈరోజు పెద్ద జట్రం కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు గౌరమ్మ బిజ్వార్ ఉన్నత పాఠశాలను సంద ర్శిం చి విద్యార్థుల అపార్ నమో దు ప్రగతిని ఇన్చార్జ్ హెడ్మాస్టర్ మహేష్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల నందు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి 6 7 8 9 తరగతి విద్యార్థులు గీసిన చిత్రపటాలను మరియు క్రాఫ్ట్ నైపుణ్యాలను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెచ్చుకున్నారు ఇందులో భాగంగా విద్యార్థులలో ఉత్తమ సహా-పాఠ్య కార్యక్రమాలైనా చిత్రలేఖన,క్రాఫ్ట్ నైపుణ్యలను వెలికి తీయుటలో కృషి చేస్తున్న హర్షద్,మనోహర్ టీచర్లను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ కుమార్,రమేష్,గోపాల్,నాగరాజు,గజలప్ప,నరేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు యెంకనోళ్ళ వెంకటేష్"స్వప్న దంపతుల కు పెళ్లిరోజు శుభాకాంక్షలు



**షాద్ నగర్ మార్చ్ 06:**
బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిలిస్తే పలికే నాయకుడు మంచి తనానికి మారుపేరు, ముక్కుసుటి మనిషి గొప్ప జాతీయవాది మృదు స్వభావి అయినా యెంకనోళ్ళ వెంకటేష్ "స్వప్న దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు జీవిత కాలం మీ అన్యోన్య దాంపత్యం సుఖస ంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని,రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందుకెళ్లాలని కోరుతున్నారు.

## డిజిటల్ చదువులపై విద్యార్థులకు అవగాహన అందించాలి.కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా :**విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్ పై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదివే పిల్లలతో డిజిటల్ లేర్నింగ్ పొందిన విద్యార్థుల ప్రెసెంటేషన్ చూసి జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. గూగుల్ టూల్స్, ఈమెయిల్, వివిధ యాప్స్ వినియోగంతో స్కూల్ ప్రాజెక్టులు చేయడం చాలా బాగుందని గ్రామీణ విద్యార్థులకు ఇలా డిజిటల్ వినియోగం పట్ల అవగాహన కల్పిస్తున్న డిజిటల్ జ్ఈక్విటీ సంస్థ ఓంకార్, స్థానిక డిగ్రీ కళాశాల సెంటర్ విద్యార్థులను అభినందించారు. అన్ని టాపికల్స్ పై పిల్లలు మంచిగా నేర్చుకున్నారని కలెక్టర్ డీఈవో హెడ్మాస్టర్ స్టూడెంట్స్ ని అభినందించారు. స్ఫూర్తి డిగ్రీ కళాశాల పిల్లలకు పది రోజుల శిక్షణ ఇవ్వడం అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజు ఎస్. ఓ.సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ నీ అభినందించిన: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట్ జిల్లా :**జారండ్ రాజధాని రాంచీలో 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో తెలంగాణ పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ పోలీస్ బృందం ఓవరాల్ టీమ్ ఛాంపియన్షిప్ తో పాటు అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక పథకాలు సాధించి అగ్ర భాగాన నిలిచింది. అందులో నారాయణ పేట కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ బాంబు డిస్పోజల్ టీమ్ నుండి రూమ్ సెర్చింగ్ లో ప్రతిభ కనబరిచి విఐపి రూమ్ సెర్చింగ్ ఈవెంట్ లో ప్రతిభ కనబరిచి సెకండ్ పొజిషన్లో ట్రోఫీ సొంతం చేసుకోవడం జరిగింది. అందులో జిల్లా నుండి పాటిస్పేట్ చేసి ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ ఈ రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా ఎస్పీ కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కానిస్టేబుల్ ను అభినందించి ప్రశంసా పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐనరసింహ, పీసీ చంద్ర శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## మినిమం టర్మ్ స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని వినతిపత్రం



**మద్దూరు, (మార్చి 6) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఎంటిఎస్ (మినిమం టర్మ్ స్కేల్ ) ప్రకారం ఎలక్షన్ లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల 50వేల గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలని కొడం గల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి, కొడంగల్ ప్రాంత అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డికి మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒప్పంద అధ్యాపకులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులు జనార్ధన్,సత్యమ్మ, సవిత,బాలరాజ్, నసీర్,ఈశ్వరయ్య, అఖిలంద్ర, నవీన్ తదితరులు ఉన్నారు.

# షమీ రంజాన్ ఉపవాసంపై వివాదం..
## రోజా సాధ్యమేనా? సమంజసమేనా?

టీమ్ ఇండియా చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కు ఒక్క అడుగుదూరంలో ఉంది. 12 ఏళ్ల తర్వాత చాంపియన్ గా నిలిచే అవకాశం దక్కింది.. ఆదివారం న్యూజిలాండ్ తో మ్యాచ్.. దీంట్లో నెగ్గితే ఇటీవల న్యూజిలాండ్ జట్టు చేతిలో స్వదేశంలో ఎదురైన మూడు టెస్టుల సిరీస్ క్లీన్ స్వీప్ పరాభవాన్ని మరిపించేందుకు ఇదే సరైన అవకాశం. అయితే, ఇలాంటి సమయంలో సీనియర్ పేస్ బౌలర్ మొహమ్మద్ షమీపై వివాదం రేగింది.ఆస్ట్రేలియాతో సెమీఫైనల్ మ్యాచ్ బ్రేక్ సమయంలో షమీ నీళ్లు , ఎనర్జీ డ్రింక్ తాగడంపై ముస్లిం సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం (రోజా) పాటించకుండా షమీ తప్పు చేస్తున్నాడంటూ జమాత్ సంస్థ చీఫ్ మౌలానా షాబుద్దీన్ రిజ్వీ విమర్శించారు. అతడు పెద్ద పాపం చేశాడని.. అల్లా కఠినంగా శిక్షిస్తాడని హెచ్చరించారు.రంజాన్ సందర్భంగా ప్రతి ముస్లిం యువకుడు, యువతి ఉపవాసం చేయాలని షరియత్ లో ఉందని, ఆరోగ్యంగా ఉన్న షమీ మ్యాచ్ ఆడుతూ నీళ్లు , ఎనర్జీ డ్రింక్



తాగడంపైనా కొన్ని ముస్లిం సంస్థలు మండిప డుతున్నాయి. ఆరోగ్యంగా ఉండి.. 'రోజా' పాటించకపోవడం తప్పుడు సందేశం పంపుతుందని రిజ్వీ చెప్పారు. అయితే, రిజ్వీ, ముస్లిం సంఘాల ఆగ్రహంపై షమీ కుటుంబం స్పందించింది. భారత్ ఓటమిని కోరకునేవాళ్లే ఇలా మాట్లాడతారని షమీ మండిపడ్డారు. చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో షమీ 10 ఓవర్లు వేసి 48 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. చివర్లో ఆస్ట్రేలియాను కట్టడి చేశాడు. అయితే, మ్యాచ్ సందర్భంగాఅతడు ఎనర్జీ డ్రింక్ తాగుతున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై రకరకాల పోస్టులు పెడుతున్నారు. షమీ ఉపవాసం చేయకపోవడం పెద్ద నేరమేమీ కాదని, దేశం అన్నికంటే గొప్పది అని మద్దతు పలుకుతున్నారు.కాగా, టీమ్ ఇండియా మ్యాచ్ లు జరుగుతున్నది అత్యంత వేడి వాతావరణంలో ఉండే దుబాయ్ లో. పైగా 50 ఓవర్ల వన్డే ఫార్మాట్ లో మ్యాచ్ లు జరుగుతున్నాయి. పైగా షమీ ప్రధాన పేస్ బౌలర్. 140 కిలోమీటర్ల వేగంతో బంతులేసేవాడు. అన్నిటికీ మించి మరో కీలక పేసర్ బుమ్రా లేడు. సిరాజ్ ను తీసుకోలేదు. అంటే షమీనే మ్యాచ్ భారం అంతా మోయాలి. అతడు గనుక విఫలమైతే జట్టుకు కష్టాలు తప్పవు. కాబట్టి షమీని కొన్నిటికి అతీతంగా చూడాలని మరికొందరు నెటిజన్లు పేర్కొంటున్నారు.

# కివీస్‌తో ఫైనల్స్.. రోహిత్ ముందు 5 సవాళ్లు..
# అంత ఈజీ కాదు గురూ



చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆసాంతం దుమ్మురేపుతున్న భారత జట్టు.. ఇప్పుడు తుది పోరాటానికి సిద్ధమవుతోంది. న్యూజిలాండ్‌తో జరిగే సండే ఫైట్‌లో గనుక గెలిస్తే టీమిండియా ఒడిలో మరో ఐసీసీ ట్రోఫీ ఒదిగిపోతుంది. అయితే ఇది అంత ఈజీ కాదు. సారథి రోహిత్ శర్మ పలు సవాళ్లను దాటాల్సి ఉంటుంది.చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆఖరుకు చేరుకుంది. ఈ ఆదివారం (మార్చి 9వ తేదీ) నాడు జరిగే ఫైనల్స్‌తో టోర్నమెంట్ ముగుస్తుంది. తుదిపోరులో తాడోపేడో తేల్చుకునేందుకు భారత్-న్యూజిలాండ్ సిద్ధమవుతున్నాయి. ఒక్క ఓటమి కూడా లేకుండా తుదిమెట్టుకు చేరుకున్న రోహిత్ సేన.. సండే ఫైట్‌లో కివీస్‌ను మరోమారు ఓడించాలని చూస్తోంది. గ్రూప్ దశలో మాదిరిగానే ఇంకోసారి బ్లాక్‌కాప్స్ పని పట్టాలని అనుకుంటోంది. ఇంకో ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో ఫైనల్స్‌కు ముందు రోహిత్ ఎదురుగా ఉన్న 5 సవాళ్లు ఏంటనేది ఇప్పుడు చూద్దాం..గాయాలుజిభారత జట్టులో అంతా బాగానే ఉన్నా గాయాలు టీమ్‌ను కొంత ఇబ్బంది పెడుతున్నాయి. ఈ మధ్యే జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన మహ్మద్ షమి పూర్తి ఫిట్‌గా లేడు. ఆసీస్‌తో జరిగిన సెమీస్ ఫైట్‌లో చీలమండ గాయం తిరగబెట్టడంతో అతడు కొద్దిసేపు గ్రౌండ్‌ను వీడాడు. ఫైనల్స్‌కు ముందు రెస్ట్ దొరికింది కాబట్టి అతడు ఫుల్ ఫిట్‌నెస్ సాధించొచ్చు. ఒకవేళ రికవర్ అవ్వకపోతే మాత్రం టీమ్‌కు బిగ్ మైనస్ అనే చెప్పాలి. షమి లాంటి వికెట్ టేకర్ లేకపోతే రోహిత్ సేనకు ఇబ్బందులు తప్పవు. కాబట్టి అతడి రికవరీపై టీమ్ మేనేజ్‌మెంట్, కెప్టెన్ హిట్‌మ్యాన్ ఫోకస్ చేయాల్సి ఉంటుంది. అతడు కోలుకోకపోతే హర్షిత్ రాణా, అర్ష్‌దీప్‌లో కండీషన్స్‌కు ఎవరు బాగా సూట్ అవుతారో వాళ్లను తీసుకోవచ్చు.ఫామ్‌జిచాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు నుంచి అందరు ప్లేయర్లు తమ బెస్ట్ ఇస్తున్నారు. కానీ రోహిత్ శర్మ బ్యాట్ నుంచి ఇంకా భారీ ఇన్నింగ్స్ రాలేదు. దానికి ఫైనల్ వేదికైతే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. మంచి స్టార్ట్స్ అందిస్తున్నా ఎక్కువ ఓవర్లు ఆడలేకపోతున్నాడు రోహిత్. అతడు కనీసం 15 నుంచి 20 ఓవర్లు ఆడితే మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. కాబట్టి పట్టుదలతో క్రీజులో నిలబడటంపై అతడు దృష్టి పెట్టాలని ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. బౌలింగ్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్న కుల్దీప్ యాదవ్ కూడా ఫామ్ మెరుగుపర్చుకోవాలని.. లేకపోతే ఫైనల్‌లో మనకే మైనస్ అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఒత్తిడిఐసీసీ కప్పులు గెలవాలంటే టాలెంట్ ఉంటేనే సరిపోదు. ఫైనల్‌లో తీవ్ర ఒత్తిడిని తట్టుకొని నిలబడాలి. ఎంత ప్రెజర్ సిచ్యువేషన్ వచ్చినా భయపడకుండా బెస్ట్ ఇవ్వాలి. అలా చేయలేకే వన్డే ప్రపంచ కప్-2023 ఫైనల్‌లో కంగారూల చేతిలో రోహిత్ సేన భంగపడింది. కాబట్టి ఆ తప్పు రిపీట్ కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.రికార్డులుజిఐసీసీ టోర్నమెంట్స్‌లో భారత్ మీద కివీస్‌కు మంచి రికార్డు ఉంది. అయితే ఈ మధ్య మన టీమ్ న్యూజిలాండ్‌ను వదలడం లేదు. ఈ చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ మ్యాచ్‌లో బ్లాక్‌క్యాప్స్‌ను ఓడించింది మెన్ ఇన్ బ్లూ. టీ20 వరల్డ్ కప్-2024లోనూ ఆ జట్టుకు భారత్ పంచ్ ఇచ్చింది. అయితే వన్డే వరల్డ్ కప్-2019లో తగిలిన గాయానికి, జరిగిన అవమానానికి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని ఫ్యాన్స్ అంటున్నారు.టాస్‌జిదుబాయ్ స్టేడియంలో చేజింగ్ అంత ఈజీ కాదు. కాబట్టి టాస్ కీలక పాత్ర పోషించే చాన్స్ ఉంది. సెమీస్‌లో అదే గ్రౌండ్‌లో భారత్ చేజ్ చేసి గెలిచింది. కానీ అన్నిసార్లు అలాగే జరగాలని భావించలేం. రోహిత్ టాస్ గెలిస్తే టీమిండియా సగం మ్యాచ్ గెలిచేసినట్లేనని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. కానీ హిట్‌మ్యాన్ వరుసగా టాస్‌లు ఓడపోతున్నాడు. ఈ నేపథ్యంలో టాస్ నెగ్గాలని కోరుకోవాల్సిందే. ఒకవేళ టాస్ ఓడినా ధైర్యంగా పరిస్థితుల్ని ఎదుర్కోవాలి.

# రోహిత్ చెప్పిందే చేస్తున్నా..
# అయినా పట్టించుకోట్లేదు

టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ జోరు మీదున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో అటు కీపింగ్‌తో పాటు ఇటు బ్యాటింగ్‌లోనూ అదరగొడుతూ భారత విజయాల్లో అతడు కీలకపాత్ర పోషిస్తున్నాడు. అలాంటోడు సారథి రోహిత్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఆఖరి దశలో ఈ వికెట్ కీపర్, బ్యాటర్ ఫామ్‌ను అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన నాకౌట్ ఫైట్‌లో ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఒక ఎండ్‌లో బౌండరీలు, సిక్సులతో ప్రత్యర్థుల మీద విరుచుకుపడిన రాహుల్.. మరో ఎండ్‌లో ఉన్న టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మీద ఉన్న ప్రెజర్‌ను తీసేశాడు. టీమ్ గెలుపులో కీలకపాత్ర పోషించిన రాహుల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. తన కెరీర్‌తో పాటు వన్డేల భవిష్యత్తు, చాంపియన్స్ ట్రోఫీ.. తదితర విషయాలపై అతడు రియాక్ట్ అయ్యాడు. హిట్‌మ్యాన్ మాట వింటున్నా తనను పట్టించుకోవట్లేదని అన్నాడు.అదే ముఖ్యంగత కొన్నేళ్లుగా బ్యాటింగ్ ఆర్డర్‌లో 5వ



స్థానంలో ఆడుతూ వచ్చానని.. కానీ ఇప్పుడు తనను కింద ఆడిస్తున్నారని రాహుల్ అన్నాడు. టీమ్ గెలుపు కోసం కెప్టెన్ రోహిత్ ఏం చెబితే అదే చేస్తున్నానని తెలిపాడు. అయితే తాను ఎక్కడ బ్యాటింగ్ చేస్తున్నాననేది చాలా మంది మర్చిపోతున్నారని చెప్పాడు. తన పెర్ఫార్మెన్స్‌ను పట్టించుకోవడం లేదని, తగిన గుర్తింపు దక్కడం లేదని ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేశాడు. తనకు జట్టు ప్రయోజనాలే ముఖ్యమని.. టీమ్ గెలుపు కోసం ఏం చేయడానికైనా తాను సిద్ధంగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశాడు.ఏ చాలెంజ్‌కైనా రెడీ2020 నుంచి వన్డే టీమ్‌లో తాను ఐదో నంబర్‌లో బ్యాటింగ్ చేస్తూ వచ్చానని రాహుల్ చెప్పుకొచ్చాడు. కానీ తాను ఏ స్థానంలో ఆడతాననేది చాలా మంది మర్చిపోయారని వాపోయాడు. వన్డే సిరీస్‌లు తరచూ జరగకపోవడంతో ఏదైనా ఒక సిరీస్‌లో తాను రాణించినా ఎవరూ గుర్తుపెట్టుకోవడం లేదన్నాడు. వన్డే సిరీస్‌లకు మధ్య 4-5 నెలల గ్యాప్ వస్తుండటంతో తదుపరి సిరీస్‌లో ఏ ప్లేస్‌లో ఆడించాలి.. ఎక్కడ ఆడితే టీమ్‌కు బెటర్.. లాంటి విషయాలపై టీమ్ మేనేజ్‌మెంట్ పునరాలోచన చేస్తుందన్నాడు. అయితే ఎక్కడ ఆడమన్నా, ఏ రోల్ ఇచ్చినా 100 శాతం న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తానని స్పష్టం చేశాడు. రోహిత్ చెప్పిన పని చేస్తానని.. అతడి నుంచి ఎంతో నేర్చుకున్నానని కేఎల్ పేర్కొన్నాడు. అతడు తనను చాలా సపోర్ట్ చేస్తాడని వ్యాఖ్యానించాడు. ఎప్పుడూ తనకు అండగా ఉండి.. టీమ్‌లో చోటుపై భరోసా ఇస్తాడని వివరించాడు.

# సచిన్ సిక్సుల వర్షం.. కురాళ్లు కుళ్లుకునే ఇన్నింగ్స్ ఇది




ప్రస్తుత కాలంలో రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కూడా క్రికెటర్లు ఏదో ఒక లీగ్‌లో ఆడుతూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే నలభై ఏళ్లు దాటాక లీగ్స్‌లో ఆడటం కూడా కష్టమే. మహేంద్ర సింగ్ ధోని లాంటి కొందరు అరుదైన ప్లేయర్లు ఐపీఎల్ లాంటి టోర్నమెంట్స్‌లో ఆడుతూ ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నారు. కానీ ఒక లెజెండ్ మాత్రం 52 ఏళ్ల వయసులోనూ పాతికేళ్ల కుర్రాడిలా దుమ్మురేపుతున్నాడు. బౌలర్లను ఊచకోత కోస్తూ సిక్సులు, బౌండరీల వర్షం కురిపిస్తున్నాడు. ఆరో గేర్ వేసి తగ్గేదేలే అంటూ పరుగులు తీస్తున్న ఆ దిగ్గజం మరెవరో కాదు.. బ్యాటింగ్ గ్రేట్ సచిన్ టెండూల్కర్.భారీ షాట్లే లక్ష్యంగా..ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20-2025లో దుమ్మురేపుతున్నాడు సచిన్. రిటైరైన క్రికెటర్లతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో మాస్టర్ బ్లాస్టర్ వరుసగా స్టన్నింగ్ నాక్స్ ఆడుతూ భారత్ విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. బుధవారం ఆస్ట్రేలియా మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధనాధన్ హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు సచిన్. 33 బంతుల్లో 7 ఫోర్లు,
4 సిక్సుల సాయంతో 64 పరుగులు చేశాడు. 193 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన సచిన్.. ఫోర్లు, సిక్సులు కొట్టడమే ధ్యేయంగా ఆడాడు. అయితే అతడు రాణించినా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. దీంతో కంగారూలు సంధించిన 269 పరుగుల భారీ ఛేదనలో భారత్ వెనుకబడింది. 174 పరుగులకే పరిమితమై.. ఓటమిని మూటగట్టుకుంది. కాగా, అంతకుముందు ఆసీస్ ఇన్నింగ్స్‌లో షేన్ వాట్సన్ (110 నాటౌట్), బెన్ డంక్ (132) సెంచరీలతో హల్‌చల్ చేశారు.

# ఫైనల్‌కు ముందు టీమిండియాకు భారీ షాక్.. గాయంతో స్టార్ ప్లేయర్ అవుట్..?



ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి సెమీ ఫైనల్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. నాలుగు వికెట్ల తేడాతో భారత జట్టు విజయాన్ని అందుకుంది. తద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఫైనల్‌కు చేరిన తొలి జట్టుగా టీమిండియా నిలిచింది.ఆస్ట్రేలియా విధించిన 265 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు సునాయాసంగా ఛేదించింది. ఛేజింగ్ మాస్టర్ కింగ్ కోహ్లీ మరోసారి రాణించడంతో ఆస్ట్రేలియాపై టీమిండియా ఘన విజయం సాధించింది. మరో వైపు రెండో ఫైనల్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు తలపడగా, కివీస్ జట్టు విజయాన్ని అందుకుని ఫైనల్‌కు చేరుకుంది.దీంతో ఆదివారం టీమిండియాతో న్యూజిలాండ్ ఫైనల్‌లో తలపడనుంది.ఇదిలా ఉంటే ఫైనల్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలేలా కనిపిస్తోంది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాకు గాయం అయినట్టు తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యాకు గాయం అయింది. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేస్తోన్న సమయంలో కాలుకు గాయం అయింది. హార్దిక్ పరుగు తీయడానికి ప్రయత్నిస్తూ గాయపడ్డాడు. హార్దిక్ వెంటనే తన క్రీజులోకి తిరిగి వచ్చినప్పుడు కాలు ఇబ్బందిపెట్టినట్లు కనిపించింది.

ఆ తర్వాత హార్దిక్ పరుగులు సాధించడంలో కొంత ఇబ్బంది పడినట్టు కనిపించాడు.అయితే ఆ తర్వాత అద్భుతమైన సిక్స్‌లతో మ్యాచ్‌ను ఇండియా వైపు తిప్పడంలో కీలక పాత్ర పోషించాడు.గతంలో హార్దిక్ చీలమండ గాయంతో బాధపడ్డాడు. ఇప్పుడు అది మళ్లీ తిరగబెడుతుందేమో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు.ఒకవేళ గాయం తీవ్రతరమైనది అయితే కనుక ఫైనల్ మ్యాచ్‌కు అతను దూరం కావాల్సి ఉంటుంది. ఇది ఫైనల్‌కు ముందు భారత జట్టు ఆందోళనలను పెంచుతుంది.అయితే హార్దిక్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# చాంపియన్స్ ట్రోఫీ ఎఫెక్ట్.. రిటైర్మెంట్ ప్రకటించిన మరో స్టార్ క్రికెటర్



బంగ్లాదేశ్ వికెట్ కీపర్, బ్యాటర్ ముష్ఫికర్ రహీం సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే క్రికెట్‌కు అతడు గుడ్‌బై చెప్పేశాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించాడు ముష్ఫికర్. గత కొన్నాళ్లుగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నానని అన్నాడు. కెరీర్ మొత్తం నిజాయితీ, అంకితభావంతో బంగ్లాకు ప్రాతినిధ్యం వహించానని తెలిపాడు. లాంగ్ కెరీర్‌లో తనకు సహకరించిన బంగ్లా బోర్డుతో పాటు అభిమానులు, సహచర క్రికెటర్లు, కుటంబ సభ్యులకు అతడు ధన్యవాదాలు తెలిపాడు. కాగా, చాంపియన్స్ ట్రోఫీ ముష్ఫికర్‌కు చివరి వన్డే టోర్నమెంట్‌గా నిలిచింది. ఇందులో బంగ్లాదేశ్ లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది.భర్తీ చేయగలరా..చాంపియన్స్ ట్రోఫీలో ఆడిన రెండు మ్యాచుల్లోనూ ముష్ఫికర్ విఫలమయ్యాడు. ఇక, 2006లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌తో వన్డే ఫార్మాట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడతను. 37 ఏళ్ల వెటరన్ బ్యాటర్.. బంగ్లా తరఫున ఏకంగా 274 మ్యాచులు ఆడాడు. ఇందులో 7,795 పరుగులు చేశాడతను. 9 సెంచరీలతో పాటు 49 హాఫ్ సెంచరీలు బాదాడు. కీపింగ్‌లో కూడా అతడు తోపే. 243 క్యాచులు అందుకోవడమే గాక 56 స్టంపింగ్స్ చేశాడు. సుదీర్ఘ కాలం పాటు దేశానికి ఆడుతూ బ్యాటింగ్ ఆర్డర్‌కు వెన్నెముకగా ఉన్న ముష్ఫికర్ లాంటి ఆటగాడు టీమ్‌ను వీడటం బంగ్లాదేశ్‌కు పూడ్చలేని లోటు అనే చెప్పాలి. ఆ రేంజ్‌లో అటు కీపింగ్, ఇటు బ్యాటింగ్‌లో ఆడే ప్లేయర్ దొరకడం అంత ఈజీ కాదు. మరి.. ముష్ఫికర్‌ను భర్తీ చేసే ఆటగాడు ఎవరైనా వస్తారేమో చూడాలి.

# స్పామ్ కాల్స్ కట్టడి కోసం కీలక చర్యలు.. రోజుకు 13 మిలియన్ల కాల్స్ బ్లాక్

దేశంలో యూజర్లకు వచ్చే స్పామ్ కాల్స్ సమస్యను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు టెలికాం రెగ్యులేటర్‌తో కలిసి టెలికమ్యూనికేషన్ల శాఖ మరింత చురుగ్గా పనిచేస్తోంది. ఈ క్రమంలో కొత్త విధానాలను అమలు చేయడం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నారు. దీంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచేందుకు, కాల్ కనెక్ట్ అయ్యే ముందు మూడు నెలల పాటు రింగ్‌టోన్ సందేశాలను అమలు చేయాలని టెలికాం ఆపరేటర్లకు సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతిరోజూ 13 మిలియన్ల స్పామ్ కాల్‌లను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.స్పామ్ కాల్‌లను బ్లాక్ చేయడంస్పెయిన్ బార్సిలోనాలో జరిగిన మొబైల్ వరల్డ్ కాంగ్రెస్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి సింధియా.. టెలికమ్యూనికేషన్ల శాఖ స్థాపించిన సంచార్ సాథి పోర్టల్ గురించి ప్రస్తావించారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటికే అడ్డుకున్న నకిలీ కాల్స్, దొంగిలించబడిన మొబైల్ పరికరాల రికవరీకి సంబంధించిన గణాంకాలను పంచుకున్నారు. సైబర్ మోసానికి సంబంధించి 26 మిలియన్ల కాల్స్ సంచార్ సాథి పోర్టల్ విజయవంతంగా బ్లాక్ చేసిందని సింధియా తెలిపారు. దీంతోపాటు ఈ పోర్టల్ దొంగిలించబడిన 16 మిలియన్ల




ఫోన్లను గుర్తించడంలో సహాయప డిందన్నారు కేంద్ర మంత్రి. ఇది 86 శాతం స్పూఫ్ లేదా నకిలీ కాల్‌లను గుర్తించి బ్లాక్ చేస్తుందని తెలిపారు.సంచార్ సాథీ యాప్ ప్రారంభంఇటీవల దేశంలోని టెలికమ్యూనికేషన్ల విభాగం తన సంచార్ సాథీ పోర్టల్‌తోపాటు మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఇది ఆండ్రాయిడ్, ఐఫోన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు నకిలీ కాల్స్ ను కట్టడి చేసుకోవచ్చు. దీంతోపాటు వారి పేరు మీద నమోదు ఉన్న నకిలీ సిమ్ కార్డులను గుర్తించడంలో కూడా సహాయపడుతుంది. మరోవైపు టెలికాం కంపెనీలు ఆధారిత స్పామ్ డిటెక్షన్ టెక్నాలజీని స్వీకరించాలని కూడా ఆదేశించారు. ఈ క్రమంలో ఎయిర్‌టెల్, ఇప్పటికే లక్షలాది మంది వినియోగదారుల కోసం ఆధారిత స్పామ్ కాల్ సిస్టమ్‌లను ప్రవేశపెట్టాయి. ఇది ఆపరేటర్ స్థాయిలోనే మోసపూరిత కాల్‌లను నిరోధించడానికి వీలు కల్పిస్తుంది.స్పామ్ కాల్స్‌పై అవగాహన పెంపుఈ క్రమంలో ప్రజల్లో స్పామ్ కాల్స్ గురించి అవగాహన కల్పించడానికి టెలికాం శాఖ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలు ప్రజలకు నకిలీ కాల్స్‌ను ఎలా గుర్తించాలి, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలనేది తెలియజేస్తుంది. కాల్ కనెక్ట్ అయ్యే ముందు అవగాహన సందేశాలను వినియోగదారులకు అందించడం ద్వారా, ప్రజలు స్పామ్ కాల్స్ గురించి ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండే అవకాశముంది.



## మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ : సమంత

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.






# అల్లు అర్జున్‌కు మరో ఘనత

ఏకంగా హాలీవుడ్ కవర్ పేజీలో బన్నీ ఫొటో ఐకాన్‌స్టార్ అల్లు అర్జున 'పుష్ప' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్" పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. 'పుష్ప 2' విజయంపై ఆసక్తికర వివరాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ చెప్పిన కొన్ని విషయాలు.."ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. ప్రతి మనిషికి కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడిని. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. ఈ ఇంటర్వ్యూలో బన్నీ ఇంకేం చెప్పుకొచ్చాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ఛావాను రిజెక్టు చేసిన మహేష్‌బాబు

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం ఛావా. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళు తుంది. ఇప్పటికే రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.200 కోట్ల దిశగా దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా కథ మొదట సూపర్ స్టార్ మహేశ్ బాబు దగ్గరికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ మూవీ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ శంభాజీ పాత్ర కోసం మొదట మహేశ్ బాబు సంప్రదించినట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ నచ్చని మహేశ్ రిజెక్ట్ చేశాడు. దీంతో చాలా రోజుల తర్వాత మళ్లీ ఇదే కథతో విక్కీ కౌశల్ దగ్గరికి వెళ్లగా విక్కీ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. అయితే మహేశ్‌కి ఇలా సూపర్ హిట్ అయిన సినిమాలు రిజెక్ట్ చేయడం కొత్తేమి కాదు. ఇంతకుముందు కూడా మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన గజిని సినిమాను, అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను రానా నటించిన లీడర్, రణబీర్ కపూర్ హీరోగా వచ్చిన యానిమల్, ప్రభాస్ వర్షం, రవితేజ ఇడియట్, విజయ్ దళపతి నన్బన్, నాగ చైతన్య ఏ మాయ చేసావే, పూరీ జనగణమన (ప్రాజెక్ట్ స్టార్ట్ కాలేదు) తదితర సినిమాలను మహేశ్ రిజెక్ట్ చేశాడు.



## దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

### ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..

బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. "వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. " అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.





## ఆసక్తిరేపుతున్న ఓదెల-2

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

## పింక్ సినిమా సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా : కీర్తి కుల్హారి

పింక్' చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని అన్నారు. " ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులం దరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. 'పింక్' చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదు ర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటా యో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com